

రేపటి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

అనకాపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈ నెల 14వ తేదీన రద్దు చేసినట్టు కలెక్టర్ విజయకృష్ణన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఈ కార్యక్రమాన్ని రద్దు చేశామని పేర్కొన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి ఆ రోజు కలెక్టరేట్‌కు రావద్దని ఆమె కోరారు.

ఇంటర్ ఫలితాల్లో వెనుకంజ

ఫస్టియర్‌లో రాష్ట్రంలో జిల్లాకు 17..

సెకండియర్‌లో 25వ స్థానం

» ప్రథమ సంవత్సరంలో 63...

ద్వితీయ సంవత్సరంలో 73 శాతం ఉత్తీర్ణత



అనకాపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు నిరుత్సాహపరిచాయి. గత ఏడాదితో పోలిస్తే కాస్త మెరుగుపడినా రాష్ట్ర స్థాయిలో మాత్రం వెనుకబడింది. శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత అంతంతమాత్రంగానే ఉంది.

జిల్లాలో ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు మొత్తం 10,279 మంది పరీక్షలు రాయగా, 6,437 మంది (62.62 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 9,512 మందికి 6,942 మంది (72.98 శాతం) ఉత్తీర్ణులయ్యారు. గత ఏడాది ఇంటర్ ఫస్టియర్‌లో 52 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 62.62 శాతం, గత ఏడాది సెకండియర్‌లో 66 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 72.98 శాతం మంది ఉత్తీర్ణత సాధించడం కాస్త ఊరటనిచ్చే అంశం. అయితే ఇంటర్ ద్వితీయ ... మిగతా 10వ పేజీలో

సెకండియర్ విద్యార్థులు



బి.నవ్యశ్రీ (988) బైపీసీ, చోడవరం



పి.మహిమజ్యోతి (986) ఎంపీసీ, కోటవురట్ల మండలం



పీఆర్ఎం పురోత్త (986) ఎంపీసీ, పెదబొడ్డేపల్లి



యు.ప్రణతి (986) బైపీసీ, నర్సీపట్నం

ఫస్టియర్ విద్యార్థులు



ఎస్.రేణుకదేవి ఎంపీసీ(465), నర్సీపట్నం



పీడీఎస్‌పీ చరణ్‌కుమార్ ఎంపీసీ(465), నర్సీపట్నం

వచ్చే నెల 12 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో ఉత్తీర్ణులు కాని విద్యార్థుల కోసం ప్రభుత్వం మే 12 నుంచి 20వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నదని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, డీవీఈవో సుజాత తెలిపారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 22వ తేదీ వరకు అన్ని కళాశాలల్లో విద్యార్థులు ఫీజు చెల్లించాలన్నారు. ఉత్తీర్ణులు కాని విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని ఆమె కోరారు.

ప్రభుత్వ కళాశాలల్లో అంతంతమాత్రమే..

ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 60.73

ప్రథమ సంవత్సరంలో 43.74 శాతం ఉత్తీర్ణత



చివరి స్థానంలో నిలిచిన వడ్డాది ప్రభుత్వ కళాశాల

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ ఏడాది ఇంటర్ ఫలితాలు అంతంతమాత్రంగానే వచ్చాయి. విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీలో జాప్యం, సబ్జెక్టు టీచర్ల నియామకాల్లో అలస్యం కారణంగా ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదు. జిల్లాలో మొత్తం 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా, ఈ ఏడాది ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలను 1,989 మంది రాయగా, వీరిలో 1,208 మంది (60.73 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

సబ్బవరం జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 79 మంది పరీక్షలు రాయగా, 67 మంది (84.81 శాతం) ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో ద్వితీయ సంవత్సర ఇంటర్ ఫలితాల్లో సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ స్థానంలో నిలవగా, బుచ్చెయ్యపేట మండలం వడ్డాది కళాశాల చివరి స్థానంలో నిలిచింది. బుచ్చెయ్యపేట మండలం వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు 64 మంది పరీక్షలు రాయగా, కేవలం 20 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 148 మందికి 123 మంది, కృష్ణాదేవిపేట కళాశాలలో 84 మందికి 67, రోలుగుంటలో 156 మందికి 119, కె.కోటపాడులో 58 మందికి 42, మాకవరపాలెం కళాశాలలో 77 మందికి 55, కొత్తకోట కళాశాలలో 197 మందికి 72, కోటవురట్లలో 76 మందికి 47 మంది ఉత్తీర్ణులయ్యారు. అనకాపల్లిలో 44 మందికి 27, పరవాడలో 137 మందికి 83, ఎలమంచిలి కళాశాలలో 312 మందికి 186, నర్సీపట్నం బాలికల కళాశాలలో 11 మందికి 6, మాడుగుల కళాశాలలో 158 మందికి 86 మంది ఉత్తీర్ణులయ్యారు. దేవరాపల్లిలో 98 మందికి 47, పాయకరావుపేటలో 109 మందికి 52, వేములపూడి కళాశాలలో 83 మందికి 39, చోడవరం కళాశాలలో 36 మందికి 15, వేములపూడిలో 11 మందికి 4, పాయకరావుపేట కళాశాలలో 141 మందికి 51 మంది ఉత్తీర్ణులయ్యారు.

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో...

జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సర ఇంటర్ ఫలితాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఈ ఏడాది 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు మొత్తం 2,094 మంది పరీక్షలకు హాజరు కాగా, వారిలో కేవలం 916 మంది(43.74శాతం) మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. కృష్ణాదేవిపేట ... మిగతా 10వ పేజీలో

యాజమాన్యం	ఫస్టియర్	ఉత్తీర్ణత	శాతం	సెకండియర్	ఉత్తీర్ణత	శాతం
ఏపీఎస్‌డబ్ల్యూ రెసిడెన్షియల్	457	367	80.30	367	323	88.01
బీసీ రెసిడెన్షియల్	151	144	95.36	133	127	95.48
ప్రభుత్వ జూనియర్	2,094	916	43.74	1,989	1,208	60.73
హైస్కూల్ ప్లస్	210	77	36.66	91	45	49.45
కేజీబీవీ కళాశాలలు	458	396	86.46	397	360	90.68
మోడల్ స్కూల్స్	312	257	80.06	333	304	91.29
ప్రైవేటు కళాశాలలు	6,588	4,280	64.96	6,206	4,575	73.76

ఈదురుగాలుల బీభత్సం

అనకాపల్లిలో నేలకొరిగిన హోర్డింగ్‌లు, చెట్లు, విద్యుత్ స్తంభాలు

» జోరుగా వడగళ్ల వాన

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):

అనకాపల్లి పట్టణంలో శనివారం మధ్యాహ్నం ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. హోర్డింగ్‌లు, చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వడగళ్ల వాన జోరుగా కురిసింది. వర్షపాతం 25.8 మిల్లీమీటర్లుగా నమోదైనట్టు వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.



నేలకొరిగిన విద్యుత్ సెట్టింగ్ కటౌట్‌ను తొలగిస్తున్న దృశ్యం



అనకాపల్లిలో పడిన వడగళ్లు



పాత్రుడుకాలనీలో నేలకొరిగిన చెట్టు

పట్టణంలో ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎండ తీవ్రంగానే ఉంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 35.8 డిగ్రీలుగా నమోదైంది. అయితే ఆ తరువాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. దట్టంగా మేఘాలు కమ్ముకుని ఈదురుగాలులు ప్రారంభమయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈదురుగాలుల బీభత్సానికి విద్యుత్ స్తంభాలు, విద్యుత్ అలంకరణ సెట్టింగ్‌లు, చెట్లు నేలకొరిగాయి. ఆ సమయంలో వడగళ్ల వాన కూడా కురిసింది. ఎన్టీఆర్ స్టేడియంలో నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతరలో భాగంగా జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల ఆవరణ అంతా వర్షపునీటితో నిండిపోయింది. ఉత్సవాన్ని తిలకించడానికి వచ్చిన వారి కోసం ఏర్పాటు చేసిన కుర్చీలన్నీ ఈదురుగాలులకు చిందరవందరగా పడిపోయాయి. ఎన్టీఆర్ విగ్రహం ఎదురుగా ఉత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ సెట్టింగ్ కూలిపోయింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు స్తంభించిపోయాయి. ట్రాఫిక్, పట్టణ పోలీసులు క్రేన్‌ల సహాయంతో తొలగింపు పనులు చేపట్టారు. పాత్రుడుకాలనీలో రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పాటు ఒక స్తంభం ఒక ఇంటిపై పడడంతో నష్టం వాటిల్లింది. ఇదే మార్గంలో ఒక చెట్టు కూడా నేలకొరిగింది. గవరపాలెంలోని పార్కు జంక్షన్ సమీపాన కూడా విద్యుత్ స్తంభం ఒరిగిపోయింది. లక్ష్మీదేవిపేట, గవరపాలెం, ఉడ్‌పేట తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వివిధ ఫ్లెక్సీ కటౌట్లు నేలకొరిగాయి. నెహ్రూచౌక్‌లోని ఫ్లెక్సీ ఒకటి విద్యుత్ లైటింగ్‌పై వాలిపోయింది. వర్షం కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ అంతా వర్షపునీటితో నిండిపోయింది. విజయరామరాజుపేట అండర్‌బ్రిడ్జి కింద వర్షపునీరు ... మిగతా 10వ పేజీలో

ఇష్టానుసారంగా గ్రావెల్ తవ్వకాలు

గంగవరం లేఅవుట్‌లో 800 ప్లాట్లు కనుమరుగు

» వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తాం

» భవిష్యత్తులో తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం

» రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు



గంగవరం లేఅవుట్‌లో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న బత్తుల తాతయ్యబాబు

సబ్బవరం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): గంగవరం లేఅవుట్‌లో అక్రమార్కులు ఇష్టానుసారంగా గ్రావెల్‌ను తవ్వేశారని, ఈ లేఅవుట్‌లో 800 ప్లాట్లలో దారుణంగా తవ్వకాలు జరపడంతో అవి కనిపించకుండా పోయాయని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు అన్నారు. జీవీఎంసీ 88వ వార్డు పరిధి గంగవరంలో నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ గృహాలను అధికారులతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. లేఅవుట్‌లో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగవరం లేఅవుట్‌లో ఇంత దారుణంగా గ్రావెల్ తవ్వుకుపోయారంటే నమ్మలేకపోతున్నానన్నారు. అధికారులు గంగవరం లేఅవుట్‌లో 800 ప్లాట్లు కనిపించడం లేదని అంటే ఏమిటో అనుకున్నానని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గంగవరంలో 7130 ప్లాట్లకు 800, నంగినారపాడులో 6,522కి 150, గొల్లలపాలెంలో 5250కి 90, పైడివాడ అగ్రహారంలో 8300కి 200 ప్లాట్లు ... మిగతా 10వ పేజీలో

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న సీఎం రమేశ్

హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం అర్కే బీచ్ వద్ద హనుమాన్ శోభాయాత్ర ర్యాలీని ఘనంగా నిర్వహించారు. పార్కు హోటల్ నుంచి బీచ్ రోడ్డులోని కాళీమాత ఆలయం వరకు బైక్ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, బీజేపీ విశాఖ అధ్యక్షుడు ఎంఎంఎన్ పరశురామ్‌రాజు, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, తదితరులు పాల్గొన్నారు. - విశాఖపట్నం/ఆంధ్రజ్యోతి

త్వరలో విద్యుత్ కష్టాలకు చెక్

చోడవరంలో 33 కేవీ సబ్ స్టేషన్‌కు లైన్ క్లియర్

» లక్ష్మీపురంలో సమకూరిన స్థలం

» పనులకు శ్రీకారం చుట్టిన ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు

» సుదీర్ఘకాల సమస్యకు ఎట్టకేలకు లభించిన పరిష్కారం



లక్ష్మీపురం సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన స్థలంలో పనులు చేయిస్తున్న ఈపీడీసీఎల్ ఏడీఈ, ఇతర అధికారులు

చోడవరం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి):

ఎట్టకేలకు చోడవరంలో 33 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. నియోజకవర్గ కేంద్ర ప్రజలతో పాటు పరిసర పంచాయతీవాసులు ఎన్నో సంవత్సరాలుగా అనుభవిస్తున్న కరెంటు కష్టాలకు త్వరలో తెరపడనుంది.

పట్టణంతో పాటు పరిసర పంచాయతీలైన లక్ష్మీపురం, దామునాపల్లి, మైచర్లపాలెం, ఖండేపల్లి, అంకుపాలెం, శ్రీరాంపట్నం, గౌరీపట్నం, గాంధీగ్రామం, నరసయ్యపేట పంచాయతీలకు చోడవరం- చీడికాడ రోడ్డులోని 33 కేవీ సబ్‌స్టేషన్ ఒక్కటే ఆధారం. దీంతో ఈ పంచాయతీల్లో ఎక్కడ లైను ఆగినా, మొత్తం టౌన్‌తో పాటు పరిసర పంచాయతీలకు కూడా విద్యుత్ సరఫరా నిలిచిపోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవిలో అయితే ఈ కరెంటు కష్టాలు మరింత దారుణంగా ఉండి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో లోవోల్టేజి సమస్యలు ఎదురుకావడానికి ఒక్క 33 కేవీ సబ్ స్టేషన్‌పై ఉన్న భారమే కారణమని చెప్పాలి. వాస్తవానికి చోడవరానికి విద్యుత్ సబ్ స్టేషన్ పదేళ్ల క్రితమే ... మిగతా 10వ పేజీలో

జాతీయ రహదారిపై వ్యాన్‌ను ఢీకొన్న లారీ

వ్యాన్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

» రేగుపాలెం జంక్షన్ వద్ద ఘటన

» రెండు కిలోమీటర్ల మేర నిలిచిపోయిన ట్రాఫిక్

-10లో

కదిలింది రామ రథం

- తులసీనగర్‌లో ప్రారంభించిన చైర్‌పర్సన్ రమాకుమారి
- స్వామి వారిని పెద్ద సంఖ్యలో దర్శించుకున్న భక్తులు
- నియోజకవర్గంలో ఇరవై రోజులు కొనసాగనున్న యాత్ర



రథయాత్రలో పాల్గొన్న భక్తజనం



యాత్ర ప్రారంభోత్సవంలో మునిసిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి

ఎలమంచిలి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : శ్రీరామ రక్ష రథయాత్ర పట్టణంలోని తులసీనగర్‌లో శనివారం విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైంది. తొలుత వేదపండితులు స్వామి, అమ్మవారికి విశేష పూజలు నిర్వహించగా, మునిసిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి కొబ్బరికాయ కొట్టి రథయాత్రను ప్రారంభించారు. రథంలో సీతారాముల విగ్రహాలతో పాటు బాలరాముడిని కూడా ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ ఈ రథయాత్ర నియోజకవర్గంలో రోజుకు ఆరు నుంచి ఎనిమిది గ్రామాల్లో ఉంటుందన్నారు. సుమారు ఇరవై రోజుల పాటు యాత్ర సాగుతుందని వివరించారు. స్థానిక నాయకులు మళ్ల కొండబాబు, కర్రి జానకీరామ్, ఆడారి గంగాధర్, ఆడారి భాస్కరరావు, పప్పు ఈశ్వరరావు, పిట్టా దానుబాబుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు తలుపులమ్మ ఆలయం ప్రారంభం

- రెండో రోజు వేడుకల్లో షేకిళ్లపాలెం పురవీధుల్లో కలశం ఊరేగింపు



కలశాన్ని ఊరేగిస్తున్న భక్తులు

ఎలమంచిలి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని షేకిళ్లపాలెం సమీపంలో నిర్మించిన తలుపులమ్మ ఆలయం ఆదివారం ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా గత రెండు రోజులుగా విశేష పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం ఆలయం వద్ద హోమ గుండాలను ఏర్పాటు చేసి గ్రామానికి చెందిన పలువురు దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ శిఖరంపై ప్రతిష్ఠించనున్న కలశాన్ని మేళతాళాలు, బాజాభజంత్రీలు, మహిళల కోలాటాల నడుమ ప్రత్యేక వాహనంలో గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఆదివారం జరగనున్న వేడుకలకు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు తదితరులు హాజరు కానున్నారని నిర్వాహకులు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాల్సిందిగా టీడీపీ నాయకుడు టి.వరహాలరావు కోరారు.

టీడీపీకి కార్యకర్తలే వెన్నెముక

- పార్టీ నాయకులు ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావు

అచ్యుతాపురం/ ఎలమంచిలి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : టీడీపీకి విశేష సేవలందించిన వారిని ఇటీవల విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అచ్యుతాపురంలో ఘనంగా సత్కరించిన నేపథ్యంలో వీరి సేవలను ఇక్కడి నాయకులు సైతం మరోసారి గుర్తించారు. ఈ మేరకు శనివారం అచ్యుతాపురంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ లాలం భవానీ, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు వీరికి ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రగడ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. ఇందులో భాగంగానే అనారోగ్యానికి గురై వైద్య చికిత్సలు చేయించుకున్న పేదలకు సీఎం సహాయ నిధిని అందిస్తున్నట్టు చెప్పారు. అలాగే సంస్థాగత ఎన్నికలు త్వరలో ప్రారంభం కానున్నాయని, నాయకులు, కార్యకర్తలు పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ టీడీపీకి కార్యకర్తలే వెన్నెముకగా పేర్కొన్నారు. అనంతరం అచ్యుతాపురంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పలువురికి అందజేశారు.



అచ్యుతాపురం టీడీపీ మండల అధ్యక్షుడు నర్సింగరావును సన్మానిస్తున్న నేతలు

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్‌కుమార్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డ్రీమ్స్ నాయుడు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్ట నాగభూషణం, నాలుగు మండలాల అధ్యక్షులు జనపరెడ్డి నర్సింగరావు, దొడ్డి శ్రీనివాసరావు, వసంతవాడ దినేబాబు, ఇత్తంశెట్టి రాజు, గొర్లి నానాజీ, పీలా తులసీ రామ్, పతివాడ చిన్నయ్యనాయుడు, దాడి ముసిలి నాయుడు, ఆడారి జానకి, కశిరెడ్డి ప్రసాద్, కూనిశెట్టి రమణ తదితరులుపాల్గొన్నారు.

ఇంటర్‌లో నాలుగు మండలాల విద్యార్థులు ప్రతిభ

ఎలమంచిలి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఎలమంచిలి, అచ్యుతాపురం, రాంబిల్లి, మునగపాక మండలాల విద్యార్థులు చక్కని ఫలితాలు సాధించారు. శనివారం ఈ ఫలితాలను విద్యాశాఖ విడుదల చేసింది. ఎలమంచిలిలోని కొక్కిరాపల్లిలో గల డాక్టర్ అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాల విద్యార్థినులు సత్తాచాటారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మాత్రం ఆశించిన స్థాయిలో ఫలితాలను సాధించలేకపోయారు. అదే విధంగా తులసీనగర్‌లోని హైస్కూల్ ప్లస్ స్కూల్ విద్యార్థులు ఆస్థాయిలో ఉత్తీర్ణత సాధించలేదు. అంబేడ్కర్ గురుకుల కళాశాలలోని ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు శతశాతం ఉత్తర్ణత సాధించగా, ప్రథమ సంవత్సరం 92 శాతం ఉత్తర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 68 మంది విద్యార్థినులు పరీక్ష లకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మాణిక్యం తెలిపారు. జి.భవానీ (ఎంపీసీ) 974, సీహెచ్.మౌనిక (బైపీసీ) 963, పి.మెర్సీ, బి. రమ్యశ్రీలు 943 మార్కులను సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 271 మంది పరీక్షలకు హాజరు కాగా, 97 మంది, ద్వితీయ సంవత్సరం 312 మందికి 186 మంది పాసయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. గతేడాది మొదటి సంవత్సరం 26 శాతం ఉత్తీర్ణత కాగా, ఈ ఏడాది 36 శాతం వచ్చింది. ద్వితీయ సంవత్సరం గతేడాది 49 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 60 శాతం రావడం విశేషం.

అచ్యుతాపురం మండలంలో...

అచ్యుతాపురం : ఇక్కడి కేజీబీవీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 71 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం 85 శాతం ఉత్తీర్ణత పొందినట్టు ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలిపారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో 28 మంది పరీక్షలు రాయగా, 20 మంది ఉత్తీరులయ్యారన్నారు. ద్వితీయ సంవత్సరంలో 28 మంది పరీక్షలు రాయగా 24 మంది పాసైనట్టు చెప్పారు.

మునగపాక మండలంలో...

మునగపాక : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరా ఫలితాలు మండలంలో ఆశాజనకంగా ఉన్నాయని ఆయా కళాశాలలు ప్రకటించాయి.

పాటిపల్లి గ్రామంలో ఉన్న కేజీబీవీ విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ కె.రాణి తెలిపారు. ఎంపీసీ మొదటి సంవత్సరం 23 మందికి 22 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. కె.హర్షిణి 470కి 459 మార్కులు పొందినట్టు చెప్పారు. ద్వితీయ సంవత్సరం 17 మందికి 15 మంది పాసయ్యారన్నారు. ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రథమ సంవత్స రంలో 66 మందికి 40 మంది, ద్వితీయ సంవత్సరంలో 67 మందికి 58 మంది పాసయ్యారన్నారు.

రాంబిల్లి మండలంలో...

రాంబిల్లి : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో మండలంలోని లాలంకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, రాంబిల్లి కేజీబీవీ విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించారు. లాలంకోడూరు కళాశాలలో ప్రథమ సంవత్సరం 24 మందికి ఏడుగురు, ద్వితీయ సంవత్సరం 11 మందికి ఏడుగురు ఉత్తీర్ణులయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీఎస్ నాయుడు తెలిపారు. రాంబిల్లిలో కేజీబీవీలో మొదటి సంవత్సరం ఎంఎల్‌టీ గ్రూప్‌నకు చెందిన 31 మందికి 24 మంది, ద్వితీయ సంవత్సరంలో 32 మందికి 23 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ ప్రమీళ తెలిపారు.

మార్టూరు రోడ్డులో గుంత పూడ్చివేత

అచ్యుతాపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మార్టూరు రోడ్డులో ఏర్పడిన పెద్ద గుంతను ఎట్టకేలకు పూడ్చివేశారు. ఈ గుంత కారణంగా ఇటుగా రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వర్షాలు కురిస్తే వారి అవస్థలు వర్ణనాతీతంగా ఉండేవి. దీనిపై 'రోడ్డు తవ్వారు.. పూడ్చడం మరిచారు' శీర్షికతో శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. దీనిపై వెదురువాడ పంచాయతీ సర్పంచ్ కొయ్య శ్రీనివాసరావు వెనువెంటనే స్పందించారు. అదే రోజు రాత్రి వాహనాల రద్దీ ఉండదని భావించి రెడీ మిక్స్ కాంక్రీట్‌తో దగ్గరుండి గుంతను పూడ్చివేయించారు. శనివారం ఉదయం భారీ వాహనాలు ఈమార్గం గుండా రాకుండా నిరోధించారు. తేలికపాటి వాహనాలు, ద్విచక్రవాహనాలను ఇందిరమ్మ కాలనీ మీదుగా మళ్లించారు. ఈ రహదారిపై గుంతను పూడ్చడంతో మండల వాసులతో పాటు సెజ్‌లోని పలు కర్మాగారాల కార్మికులు, రాంబిల్లి మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



మార్టూరు రోడ్డులో గుంతను పూడ్చిన దృశ్యం

వ్యసనాల నుంచి విముక్తి పొందాలనే వారికి

ప్రభుత్వం అద్భుత అవకాశం

- ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా అధికారి సుధీర్



అవగాహన సదస్సులో పాల్గొన్న సుధీర్ తదితరులు

మునగపాక, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : సారా సేవించడం ఆరోగ్యానికి హానికరమని ప్రొహిబిషన్, ఎక్సైజ్ విభాగం జిల్లా అధికారి వి.సుధీర్ అన్నారు. మండలంలోని వెంకటాపురంలో ఉన్న ఆర్‌హెచ్‌బి కంపెనీలో కార్మికులకు శనివారం ఏర్పాటైన అవగాహన సదస్సులో మాట్లాడారు. గంజాయి, నాటుసారా వంటి వాటికి బానిసలు కావద్దన్నారు. అటువంటి వాటికి బానిసలుగా మారినవారు వ్యసనాలు నుంచి విముక్తి పొందాలంటే అటువంటి వారికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు. 30 రోజులు ఉచితంగా వసతి, భోజనం ఏర్పాటు చేస్తుందని వివరించారు. ఎక్సైజ్ సీఐ వై.లక్ష్మనాయుడు, కంపెనీ ప్రతినిధులు నాగేశ్వరరావు, శంకర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఇంటర్ ప్రవేశాలకు 21 వరకు దరఖాస్తులు ఆహ్వానం

రాంబిల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ జి.ప్రమీళ శనివారం తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల 21 వరకు గడువు పొడిగించినట్టు వివరించారు. తొలుత మార్చి 22వ తేదీతో ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 11వ తేదీతో ముగిసిందన్నారు. ఇంకా దరఖాస్తులు చేయని విద్యార్థినులను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 21వరకు ఉన్నతాధికారులు అవకాశం కల్పించినట్టు చెప్పారు. అనాథలు, బడియబట ఉన్న పిల్లలు, డ్రాపౌట్స్, పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీపీఎల్‌లకు చెందిన బాలికలు మాత్రమే ఆన్‌లైన్‌లో ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎంపికైన విద్యార్థినులకు ఫోన్ ద్వారా సమాచారం అందుతుందని ప్రిన్సిపాల్ వివరించారు.

పాడి రైతులకు హెరిటేజ్ సంస్థ శనగపప్పు పంపిణీ

అచ్యుతాపురం రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): చోడమాంబిక అమ్మవారి పండుగ పురస్కరించుకుని రామన్నపాలెంలో గల పాడి రైతులకు హెరిటేజ్ సంస్థ శనివారం ఒక్కొక్కరికీ రెండు కిలోలు చొప్పున శనగపప్పు పంపిణీ చేసింది. డెయిరీకి పాలుపోస్తున్న 42 మంది రైతులకు డెయిరీ మేనేజర్ కూండ్రపు శేష చేతుల మీదుగా ఈ పప్పును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మిరెడ్డి కిశోర్, డి.రాము, రెడ్డి చిన్నరాము, డి.నాయుడు, డి.అప్పలనాయుడు, రాము, నాయుడు, లక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చంద్రమౌళీశ్వరస్వామి కల్యాణం



చంద్రమౌళీశ్వరస్వామి వార్షిక కల్యాణం పాల్గొన్న భక్తులు

ఎస్. రాయవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గెడ్డపాలెంలోని చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో శనివారం అర్చకులు సేమాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వార్షిక కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ఈ వేడుకను తిలకించారు.భక్తులకు కమిటీ సభ్యులు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌పై వైసీపీ నేత ఆరోపణలు అవాస్తవం



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి విలియంకేరి

పాయకరావుపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వ హయాంలో దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పథకం అమలు కావడంలేదంటూ వైసీపీ నాయకుడు, స్థానిక జడ్పీటీసీ సభ్యులు లంక సూరిబాబు ఆరోపించడం అవాస్తవమని టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వల్లా విలియంకేరి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దళితులకు అన్ని విధాలుగా న్యాయంచేసే తెలుగుదేశం పార్టీ దళితులకు 200 యునిట్లు ఉచిత విద్యుత్ పథకం అమలుచేస్తోందన్నారు. నెలకు 19,92,855 లబ్ధిదారులకు రూ.477.30 కోట్లు చెల్లిస్తోందన్నారు. దీనిపై అనుమానాలుంటే 1912కి కాల్‌చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ దళిత నాయకులు నూరా సుబ్రహ్మణ్యం, గంపల చినరాజు, బోడపాటి శ్రీను, ముంజులూరి దుర్గాప్రసాద్, ఎమ్మిలి దుర్గాప్రసాద్, చిరుకూరి పేర్రాజు, నికోలు కొండబాబు, నలికే గోవిందు, బంగారి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాలిటెక్నిక్ స్టడీ మెటీరియల్ వితరణ

ఎస్. రాయవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులందరికీ రాజ్‌కమల్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ భరోసాగా ఉంటుందని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎర్రమిల్లి జయరాం అన్నారు. మండలంలోని పెదగుమ్ములూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల పీఆర్‌టీయూ బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు శనివారం స్టడీ మెటీరియల్‌ను అం దించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు భద్రరావు మాట్లాడుతూ ఈ ఉచిత పాలిటెక్నిక్ శిక్షణకు పాయకరావుపేట, ఎలమంచిలి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల నుంచి సుమారు 110 మంది విద్యార్థులు హాజరవుతున్నారని చెప్పారు. అనంతరం అక్కడికి విచ్చేసిన వింగ్స్ ఫౌండేషన్ సెక్రటరీ జయప్రకాష్‌ను పీఆర్‌టీయూ బృందం సన్మానించింది. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల సమన్వయకర్త సత్యనారాయణ, జిల్లా కౌన్సిలర్ రమేశ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, విశ్రాంతి ఉద్యోగి నారాయణ రావు, ఉపాధ్యాయులు నిర్మల, స్వర్ణగౌరి పాల్గొన్నారు.

పాయకరావుపేట కళాశాలలో 65శాతం ఉత్తీర్ణత

పాయకరావుపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ ద్వితీయ పరీక్ష ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 65 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ కెశైలజ తెలిపారు. ఈ ఏడాది ఇంటర్ సెకండ్ ఇయర్ అన్ని గ్రూపులు కలిపి 50 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వీరిలో 40 మంది (65శాతం) ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ అన్ని గ్రూపులు కలిపి 72 మంది పరీక్షకు హాజరుకాగా, 20 మంది (27 శాతం) ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీ పరీక్ష రాసిన డి.దేవని 405/440 మార్కులు, ఇంటర్ సెకండ్ ఇయర్ బైపీసీలో పి.పావని 808/1000 మార్కులు సాధించిందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.



గంపల మహిమ, బైపీసీ 430 (నక్కపల్లి)



వనజ, 454 తిమ్మాపురం కేజీబీవీ (ఎస్.రాయవరం)



సునీత, 454 ఎంపీసీ (కోటవురట్ల)



భవానీ, 982 (నక్కపల్లి కేజీబీవీ)

నక్కపల్లిలో..

నక్కపల్లి: స్థానిక కేజీబీవీ ఇంటర్ మొదటి సంవత్సరంలో 85శాతం ఫలితాలను సాధించినట్టు ఎస్‌వో సలీమ చెప్పారు. 26 మంది బాలికలు పరీక్షలురాయగా 21 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 30 మంది బాలికలకు 29 మంది ఉత్తీర్ణత (97శాతం) సాధించారు. పి.భవానీకి 982 అధికమార్కులు వచ్చాయి. నక్కపల్లి గురుకులంలో 48 మంది బాలికలు సెకండ్ ఇయర్‌పరీక్షలు రాయగా శత శాతం ఫలితాలు సాధించినట్టు ప్రిన్సిపాల్ సువర్ణ చెప్పారు. ద్వితీయ సంవత్సరంలో 60 మంది ఉత్తీర్ణత సాధించగా, ముగ్గురు బాలికలు ఫెయిల్ అయినట్టు చెప్పారు. 95 శాతం ఫలితాలు నమోదు చేసినట్టు వివరించారు. మొదటి సంవత్సరంలో గంపల మహిమ బైపీసీలో 440 మార్కులకుగాను 430 మార్కులు సాధించినట్టు చెప్పారు. నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో రెండోస్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో 83.8 శాతం ఫలితాల సాధించింది. ఎంపీసీలో అర్లిల్లి శ్రావణి 1000 గానూ 961 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ శ్రీదేవి చెప్పారు.

రాణించిన కేజీబీవీ విద్యార్థులు

ఎస్. రాయవరం: మండలంలో తిమ్మాపురంలో కేజీబీవీ విద్యార్థులు మొదటి సంవత్సరం ఫలితాల్లో 90 శాతం , ద్వితీయ సంవత్సరం శతశాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం మొత్తం 29 మంది పరీక్షలు రాయగా 26 మందీట ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయంలో 31 మంది పరీక్షకు హాజరుకాగా, శత శాతం ఉత్తీర్ణత సాధించారు. జి వనజ అనే విద్యార్థిని 454 (ఎంపీసీ) అత్యధిక మార్కులు సాధించింది. కొరుప్రోలు హైస్కూల్ ప్లస్ జూనియర్ కళాశాలలో మొత్తం 52 మందికి గాను 12 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణ సాధించారు. తిమ్మాపురంలోని శ్రీఆదర్శ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ హర్షిత (ఎంపీసీ) 981 అత్యధిక మార్కులు సాధించగా అడ్డరోడ్డులోని శ్రీ ప్రజ్ఞ జూనియర్ కళాశాల నుంచి మొదటి సంవత్సరం ఫలితాల్లో టి. రూస్సీ లక్ష్మి (ఎంపీసీ) అనే విద్యార్థిని 460 అత్యధిక మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో పి. సాయిశ్రీ (బైపీసీ) అనే విద్యార్థిని 976 మార్కులతో అత్యధిక మార్కులు సాధించింది.

కోటవురట్ల మండల టాపర్‌గా స్వాతి

కోటవురట్ల: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫస్టియర్ బైపీసీ గ్రూపునకు చెందిన విద్యార్థిని పినపాత్రుని స్వాతి 54-470 సాధించి మండల టాపర్‌గా నిలిచినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత తెలిపారు. కేజీబీవి పాఠశాలలో కేవలం బైపీసీ గ్రూపు మాత్రమే ఉంది. ఇందులో సెకండ్ ఇయర్ ఫలితాల్లో 15మందికి 15 మంది ఉత్తీర్ణతతో శత శాతం నమోదు చేశారు. ఫస్టియర్‌లో 28మందికి 27మంది ఉత్తీరతతో 96.4 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎస్‌వో సరితాదేవి తెలిపారు. విద్యార్థిని వెంకట స్పందన 440లకు 429 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్‌లో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 78మందికి 48మంది పాస్‌తో 62.శాతం ఉత్తీర్ణత సాధించారు. తొలి ఏడాది 80మందికి 46మంది పాస్‌తో 58శాతం ఉత్తర్ణీత సాధించారు. ఒకేషనల్ కోర్సులో ఫస్టియర్‌లో 56 మందికి 41మంది పాస్‌కాగా... 73శాతం ఉత్తర్ణీతసాధించారు. సెంకడ్ ఇయర్ 49 మంది 39మంది పాస్‌కాగా, 80 శాతం ఉత్తర్ణీత సాధించినట్టు ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు.

శ్రీప్రకాష్ విద్యార్థుల జయభేరి

పాయకరావుపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంట ర్ ఫలితాల్లో పాయకరావుపేట శ్రీప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మ్రోగించారు. శనివారం విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్. విజయ్‌ప్రకాష్ వివరాలు అందించారు.

ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎ.హర్షిత 988/1000, ఎస్.మేఘన 986/1000 మార్కులు, బైపీసీలో ఎం.సత్యఅక్షయ 986/1000, సీహెచ్.పూర్ణశివాని 986/1000 మార్కులు సాధించారని తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఆర్‌ఎస్‌ఎస్ నగేశ్ 464/470, జి.అనూష 460/470, కె.యామినీ జ్యోతిక 460/ 470, జి.లాస్యశ్రీ 460/470 మార్కులు, బైపీసీలో ఆర్.నాగసూర్య భవ్య 429/440 మార్కులు సాధించి సత్తా చాటారని తెలిపారు. వీరు కాకుండా తమ కళాశాలకు చెందిన 15 మంది విద్యార్థులు 980 కంటే ఎక్కువ మార్కులు సాధించినట్టు ఆయన తెలిపారు. విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్‌ప్రకాష్, ప్రిన్సిపాల్ వీవీఎస్‌టీ భానుమూర్తి, అకడమిక్ ఇన్‌చార్జి డి.శ్రీలక్ష్మితో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.



అత్యధిక మార్కులు సాధించిన ఎ.హర్షిత



ఎం.సత్యఅక్షయ



ఆర్‌ఎస్ఎస్.నగేశ్



ఆర్.నాగసూర్య భవ్య

ఘనంగా ముగిసిన శివయ్య కల్యాణోత్సవాలు

నక్కపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపమాకలో శివ, పార్వతుల వార్షిక కల్యాణోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ నెల 8న స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. శనివారం ఆలయంలో అర్చకులు వెలవలపల్లి మహేశ్, సంతోశ్ ఆధ్వర్యంలో పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాత్రికి శివ,పార్వతుల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం , పుష్పయాగోత్సవాన్ని నిర్వహించారు. ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో ఈ ఏడాది స్వామివారి కల్యాణోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. పుష్పయాగోత్సవాలనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.



ఉపమాకలో శివ,పార్వతులకు పూజలు చేస్తున్న దృశ్యం

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య



వెంకటనగరంలో తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతోందని వెంకటనగరం ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.ఎన్.దొర కోరారు. పాఠశాల అడ్మిషన్స్ డ్రైవ్‌లో భాగంగా శనివారం గ్రామంలో ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులుంటారన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో చిన్నారులను చేర్పించాలని కోరారు. ఉపాధ్యాయుడు హరికృష్ణ, పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

ఎస్. రాయవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మవరం అగ్రహారం జడ్పీ హైస్కూల్‌లో శనివారం ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల తేదీ 14న పాఠశాలకు సెలవైనందున ముందుగా అంబేడ్కర్ జయంతిని జరిపినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయకుమారి, లలితాంబ, కుసుమకుమారి, విమలాదేవి, దీపిక, శోభారాణి, అనిత, గారా ప్రకాశ్ పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా సాయిబాబా

పాయకరావుపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి జిల్లా వైసీపీ అధికార ప్రతినిధిగా పాయకరావుపేటకు చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు దగ్గుపల్లి సాయిబాబా నియమితులయ్యారు. శనివారం పార్టీ అధిష్ఠానం ఈమేరకు ప్రకటన విడుదల చేసింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన దగ్గుపల్లి సాయిబాబా పలు సేవా కార్యక్రమాలు చేపడుతుండడంతోపాటు వైసీపీలో చేరిన నాటి నుంచి చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నారు. వైసీపీ పాయకరావుపేట పట్టణ అధ్యక్షుడిగా, జిల్లా పార్టీ ప్రచారవింగ్ చైర్మన్‌గా సేవలు అందించిన ఆయనను ఇపుడు అనకాపల్లి జిల్లా పార్టీ అధికార ప్రతినిధిగా అధిష్ఠానం నియమించింది.

ఇంటర్ ఫలితాల్లో మెరిసె.. ఇంటిల్లిపాదీ మురిసె



అనకాపల్లి నారాయణ కళాశాలలో విజయ సంకేతాన్ని చూపుతున్న విద్యార్థినీ విద్యార్థులు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఇక్కడి ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యార్థులు చక్కగా రాణించారు. స్థానిక నారాయణ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 98 శాతం, ద్వితీయ సంవత్సరం 95 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ కేవీ రావు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో శరగడం యశశ్విని ఎంపీసీలో 470కి 467 , బుద్ధ రష్మిత 470కి 464 మార్కులు, సీహెచ్. పూర్ణ భాస్కర్ 470కి 460 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో ఎం.కావ్యశ్రీ 440కి 428 మార్కులు, లక్ష్మిగోదాశ్రీకృతి 440కి 425 మార్కులు పొందారన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ముత్యాల హిందూశ్రీ 1000కి 987 మార్కులు, పూసర్ల లలితాదేవి 1000కి 986 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులను డీజీఎం నాగేశ్వరరావు, అనకాపల్లి ఏజీఎం బి.నాగేశ్వరరావులు అభినందించారు.

» అనకాపల్లి, కశింకోట, పరవాడ, సబ్బవరం మండలాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు

» అభినందనలు తెలిపిన ఆయా కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు

డాక్టర్ హిమశేఖర్ విద్యార్థుల విజయ పరంపర

అనకాపల్లి టౌన్ : ఇక్కడి డాక్టర్ హిమశేఖర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో చక్కని ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో యు.దేవిగాయత్రి 1000కి 987 మార్కులు, ఎస్.తరుణ్ 983 మార్కులు, ఎ.లిఖిత 977 మార్కులు, కె.హేమలలిత 972 మార్కులు సాధించారని కళాశాల యాజమాన్యం తెలిపింది. సీఈసీ విభాగంలో వి.నందిని 968 మార్కులు పొందిందన్నారు. ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో పి.జ్యోత్స్న 440కి 433 మార్కులు, ఎంపీసీలో వి.రవితేజ 462, జి.ధరహాసిని 461, ఎంఈసీలో కె.త్రివిక్రమ్ 465 మార్కులు సాధించారని కళాశాల ఛైర్మన్ కె.సౌరభ్ వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అతనితో పాటు ప్రిన్సిపాల్ కె.భాస్కర్, అధ్యాపకులు పూర్ణ, సతీష్, రమేష్, దుర్గారావు, నాగశివ, శ్రీనివాస్, సురేష్, రాము, కిరణ్, హరిబాబు, నరసింగరావు, మల్లికార్జున్, ఉమా మహేష్, దివ్య, హరిప్రియా, మంజు భార్గవి, నాగలక్ష్మి, తేజశ్రీ, లలిత తదితరులు అభినందించారు.



హిమశేఖర్ కళాశాలలో ఉత్తీర్ణత సాధించిన వారిని అభినందిస్తున్న యాజమాన్యం

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత ఏడాది కంటే మెరుగు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 82 మంది విద్యార్థులు హాజరుకాగా 37 మంది ఉత్తీర్ణులయ్యారు. గతేడాది 20 శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ దఫా 45 శాతానికి పెరిగింది. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 45 మందికి 31 మంది ఉత్తీర్ణత సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.రాధిక తెలిపారు. గత ఏడాది 50 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 69 శాతం ఉత్తీర్ణత పొందినట్టు చెప్పారు. ఎంపీసీలో 12 మందికి తొమ్మిది మంది, సీఈసీలో 26 మందికి 15 మంది, హెచ్ఈసీలో ఏడుగురికి ఏడుగురు ఉత్తీర్ణత సాధించారన్నారు. సెకండరీ ఎంపీసీలో పూర్ణానంద 1000కి 889 మార్కులు, సీఈసీలో కె.లక్ష్మణ్ 1000కి 807 మార్కులు, హెచ్ఈసీలో జి.శ్రీను 1000కి 761 మార్కులు సాధించినట్టు చెప్పారు.

పరవాడ మండల విద్యార్థుల ప్రతిభ

పరవాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తానాంలో గల ప్రభుత్వ బాలికల గురుకుల కళాశాల నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను 151 మంది విద్యార్థినులు హాజరుకాగా, 144 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీకి చెందిన ఎల్.కామేశ్వరి 454/470 మార్కులు, బి.లావణ్య 454/470 మార్కులు, బైపీసీకి చెందిన సీహెచ్.రాణి 435/440 మార్కులు, సీఈసీకి చెందిన పి.సుప్రియ 482/500 మార్కులు సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సుహాసిని తెలిపారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలను 133 మంది రాయగా 127 మంది పాసయ్యారు. ఎంపీసీకి చెందిన వి.ధనసంజన 980 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. బైపీసీకి చెందిన చందక శిరీషా 970 మార్కులు సాధించినట్టు తెలిపారు. అలాగే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం 143 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 137 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ జీవీ నారాయణ రావు తెలిపారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 149 మంది రాయగా 66మంది ఉత్తీర్ణత పాసయ్యారు. స్థానిక బాలికల ప్లస్ టు కళాశాల నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం 19మంది విద్యార్థినులు రాయగా ఎనిమిది మంది ఉత్తీర్ణులయ్యారు. బైపీసీకి చెందిన కె.భారతి 410 మార్కులు సాధించి ప్రథమ సంవత్సరం టాపర్‌గా నిలిచింది.

సత్తాచాటిన సబ్బవరం మండల సరస్వతీ పుత్రులు

సబ్బవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి గురుకుల విద్యాలయంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు శతశాతం ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ ఎన్.రామకృష్ణ తెలిపారు. పదహారు మంది పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులయ్యారన్నారు. సీఈసీ విద్యార్థి కొటాన జగదీష్ 915 మార్కులు సాధించాడన్నారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 33 మంది హాజరుకాగా 31 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. అత్యధికంగా ఎంఈసీ విద్యార్థి యల్లమాల లోకేశ్ 456 పొందినట్టు చెప్పారు. అలాగే, స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. 33 మంది పరీక్షలు రాయగా 31 మంది పాసయ్యారు. ప్రథమ సంవత్సరం 31 మంది పరీక్షలు రాయగా 31మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగాఇక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులు 88 శాతం ఉత్తీర్ణత సాధించారని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పీవీఎన్ మూర్తి తెలిపారు. 249 మంది పరీక్షలు రాయగా 221 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఫస్టియర్ పరీక్షలకు 240 మంది హాజరుకాగా 171 మంది పాసయ్యారన్నారు.



అత్యధిక మార్కులు పొందిన విశ్వభారతి కళాశాల విద్యార్థినులు

'విశ్వభారతి' విద్యార్థుల జయకేతనం

కశింకోట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలల విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించారు. కశింకోట విశ్వభారతి జూనియర్ కళాశాలలో బైపీసీ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వి.జాహ్నవి 980 మార్కులు సాధించింది. అలాగే, బయ్యవరం గ్రామానికి చెందిన ఎం.కుసుమ సీఈసీ గ్రూపు ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 939 మార్కులు పొందింది. అదేవిధంగా కశింకోటకు చెందిన పి.వైష్ణవి ఎంపీసీ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 955 మార్కులు సాధించింది. చక్కని ఫలితాలు సాధించిన వీరిని కళాశాల కరస్పాండెంట్ ఎం.జగదీష్, ప్రిన్సిపాల్ జి.నానాజీ, అధ్యాపక బృందం అభినందించారు. ఇదిలావుంటే, తాళ్లపాలెం అంబేడ్కర్ గురుకులంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 96.22 శాతం, ప్రథమ సంవత్సరం 86.11శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ జి.గ్రేస్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వి.జోయాషి 967, ఎం.ఆమని 955 మార్కులు సాధించారన్నారు.

పట్టణ స్వర్ణకార సంఘ కార్యవర్గం ప్రమాణం



ఛైర్మన్ బాబిని సత్కరిస్తున్న గవర కార్పొరేషన్ ఛైర్మన్ సురేంద్ర

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : గవరపాలెం కామాక్షిదేవి ఆలయంలో పట్టణ స్వర్ణకార సంఘం ప్రమాణస్వీకారం శనివారం జరిగింది. అధ్యక్షుడుగా వెదురుపర్తి బాబి, ప్రధాన కార్యదర్శిగా కొమ్మోజు మల్లేశ్వరరావు, కోశాధికారిగా అములోజు శ్రీనివాసులు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర సంఘ కార్యవర్గ సభ్యులను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కిల్లాడ శ్రీనివాసరావు, యల్లపు సూకరాజు, పోలవరపు త్రినాథ్, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న జిల్లా జడ్జి శ్రీవిద్యకు సత్కారం

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : కర్నూలు ఏసీబీ కోర్టు న్యాయమూర్తిగా బదిలీపై వెళుతున్న అనకాపల్లి పదవ అదనపు జిల్లా జడ్జి ఎన్.శ్రీవిద్యను శనివారం ఇక్కడ ఘనంగా సత్కరించారు. కోర్టుల సముదాయాల ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ కోర్టులో పారదర్శకంగా న్యాయ సేవలందించిన ఘనత జిల్లా జడ్జికే దక్కుతుందన్నారు. కోర్టు ప్రాంగణ నిర్మాణానికి ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం జిల్లా జడ్జి శ్రీవిద్య మాట్లాడుతూ అనకాపల్లి కోర్టులో న్యాయవాదులు నుంచి కక్షిదారుల సమస్య పరిష్కారానికి మంచి సహకారం లభించిందని పేర్కొంటూ వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. న్యాయమూర్తులు ధర్మారావు, రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంజేవీఎస్ కుమార్, దుర్గారావులతో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.



జడ్జి శ్రీవిద్యను సత్కరిస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

పాలీసెట్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

కశింకోట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి రాజీవ్ గాంధీ ఆర్ఈసీఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్‌కు హాజరు కానున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. శనివారం 130 మందికి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఉమాశంకర్ విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రిన్సిపాల్ కర్రి శివ, విభాగాధిపతులు గణేశ్, సూపరింటెండెంట్ కె.శివరామ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

'వక్ఫ్ చట్ట సవరణ ఉపసంహరించుకోవాలి'

తుమ్మపాల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : వక్ఫ్ చట్ట సవరణను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. అనకాపల్లి నెహ్రూచౌక్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ నాయకులతో కలిసి శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి, వక్ఫ్ చట్ట సవరణ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం దేశ ఐక్యతకు, మత స్వేచ్ఛకు తూట్లు పొడుస్తుందని ఆరోపించారు. భవిష్యత్తులో ప్రజలంతా ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాజాన దొరబాబు, మాకిరెడ్డి రామునాయుడు, డీహెచ్ క్రాంతి, గురుబాబు, హరీష్, సంతోష్, నరాలశెట్టి సత్యనారాయణ, పోతురాజు, బండి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

'సెయింట్ జాన్స్'లో పురాతన నాణేల ప్రదర్శన



పురాతన నాణేలను పరిశీలిస్తున్న విద్యార్థులు

కశింకోట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సెయింట్ జాన్స్ స్కూల్‌లో శనివారం పురాతన నాణేల ప్రదర్శన నిర్వహించారు. పురావస్తు నాణేలు, స్టాంపుల సేకరణకర్త ఎం.రాజాజీ నాణేల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బత్తుల అనురాధ, ప్రిన్సిపాల్ రూపానంది, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బయ్యవరంలో ఘనంగా ఉరుసు చందనోత్సవం

కశింకోట, ఏప్రిల్ 12 (ఆంధ్రజోతి) : మండలంలోని బయ్యవరంలో గల హజరత్ అన్వర్ మదని ఔలియా దర్గాలో 73వ ఉరుసు చందనోత్సవాన్ని శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాను విద్యుద్దీపాలతో అలంకరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు బుద్ద నాగజగదీశ్వరరావు, దాడి రత్నాకర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె.బాబర్, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర హాజరై ప్రార్థనలు చేశారు. ముందుగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు వీరికి స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేగి గోపీకృష్ణ, ముస్లిం మత పెద్దలు ముతవల్లి జనాబ్ అబ్దుల్ మాకీమ్, ఇబ్రహీం, అనకాపల్లి పట్టణ బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు పొలిమేర నాయుడు పాల్గొన్నారు.





దర్గాలో టీడీపీ నాయకులు బుద్ద నాగజగదీష్, రత్నాకర్ ప్రార్థనలు

త్వరలో జనసేనలో చేరతా.. కార్పొరేటర్ వంశీ



మాట్లాడుతున్న కార్పొరేటర్ తిప్పల వంశీ

కొత్తూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సమక్షంలో త్వరలో జనసేన పార్టీలో చేరతానని జీవీఎంసీ 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ తెలిపారు. అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణను శనివారం ఆయన కలిసి ఆశీర్వాదం తీసుకొని తన నిర్ణయాన్ని తెలియజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో వంశీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం పట్ల ఆకర్షితుడినై, వార్డు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. త్వరలోనే పవన్‌కల్యాణ్ ఇచ్చే సమయాన్ని బట్టి పార్టీలో చేరతానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భీమరశెట్టి రాంకీ, జన సైనికులు దూలం గోపి, చదరం నాగేశ్వరరావు, బర్నికాన రాము, బీశెట్టి సుధ, తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న సీతారాం కుటుంబం

జాతరలో పిల్లలకు ఏర్పాట్లపై ప్రశంసలు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్రుల ఆరాధ్య దేవత అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వీరితో బాలాలయంతో అర్చకులు పూజలు చేయించి, ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఈవో రాంబాబుతో కలిసి సీతారాం పిల్లలకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఆలయం ఆవరణలో బాలల హక్కులు, వారి సంక్షేమం, చట్టాలు, ప్రభుత్వ పథకాలపై ఏర్పాటు చేసిన బ్యానర్‌లను ఆయన పరిశీలించారు. అలాగే దివ్యాంగుల కోసం సమకూర్చిన ట్రై సైకిళ్లను, విద్యా శిబిరాన్ని సందర్శించి ప్రశంసించారు.

భక్తుల మనోభావాలు దెబ్బతీసే వీడియోలు వైరల్ చేస్తే చర్యలు

» అనకాపల్లి రూరల్ సీఐ అశోక్ కుమార్ హెచ్చరిక

కొత్తూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉండే వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అనకాపల్లి రూరల్ సీఐ జి.అశోక్ కుమార్, ఎస్ఐ జి.రవికుమార్ శనివారం హెచ్చరించారు. అనకాపల్లి మండలం పిసినికాడ గ్రామంలో శివాలయం వద్ద ఉన్న ఇద్దరు వ్యక్తులు శుక్రవారం వికృత చేష్టలతో భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్న వీడియోను వైరల్ చేసినట్టు వివరించారు. ఆ వీడియో 2018లో సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేసినందుకు ఆ ఏడాది నవంబరు 22న ఇద్దరు బాల నేరస్థులకు జువనైల్ హోమ్ కోర్టు శిక్షణ విధించిన విషయాన్ని గుర్తుచేశారు. అటువంటి వీడియోను ప్రస్తుత ఘటనగా చెబుతూ సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడం, కామెంట్లు చేయడం వల్ల ప్రజల్లో అపోహలు కలుగుతాయన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరూ అటువంటి వీడియోలు షేర్ చేయవద్దని సూచించారు. అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



విలేకరుల సమావేశంలో సీఐ, ఎస్ఐ

నేడు పెదగొల్లలపాలెంలో వైద్య శిబిరం

సబ్బవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : పెదగొల్లలపాలెంలో జడ్పీ హైస్కూల్ వద్ద గల శ్రీకృష్ణ మందిరం ప్రాంగణంలో ఆదివారం చిన్మయ సంఘం, గ్రామీణ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరగనుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. బీపీ, కీళ్లనొప్పులు, ఉదర సంబంధిత వ్యాధులు, చర్మ వ్యాధులు, కంటి సమస్యలు తదితరాలకు సంబంధించి ఉచితంగా పరీక్షలు జరపనున్నారని వివరించారు. ఈ అవకాశాన్ని అంతా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

సీతానగరం పాఠశాలలో కళా వేదిక ప్రారంభం



నూతన కళావేదిపై దాత, ఉపాధ్యాయులు

కొత్తూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన కళావేదిక శనివారం ప్రారంభమైంది. రిటైర్డ్ నేవెల్ గెజిటెడ్ ఆఫీసర్ గంగుపాం త్రినాథమూర్తి ఆర్థిక సహాయంతో ఈ నిర్మాణాన్ని చేపట్టారు. అనంతరం ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సత్కరించారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ సహకారంతో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీశెట్టి అప్పారావు, దుర్గానాగలక్ష్మి, ప్రసాదరావు, పి.నర్సింగరావు పాల్గొన్నారు.

'గ్లాండ్ ఫార్మా'లో మృతుని కుటుంబానికి రూ.11లక్షల పరిహారం



అంత్యక్రియల కోసం నగదు అందిస్తున్న దృశ్యం

పరవాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఫార్మాసిటీలోని గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ పరిశ్రమలో హౌస్ కీపింగ్ పనులు చేపడుతూ తీవ్ర అస్వస్థతకు గురై శుక్రవారం మృతి చెందిన కార్మికుడు బావిరిశెట్టి నాగేశ్వరరావు కుటుంబానికి యాజమాన్యం రూ.11 లక్షలు నష్టపరిహారం ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ మేరకు శనివారం పరిశ్రమలో మృతుని కుటుంబ సభ్యులు, యాజమాన్య మధ్య చర్చలు జరిగాయి. యాజమాన్య తరపున రూ. 10లక్షలు, అలాగే కాంట్రాక్టర్ తరపున లక్ష రూపాయలు ఇచ్చేందుకు అంగీకరించారు. అంత్యక్రియల కోసం రూ.50వేల నగదును మృతుని కుటుంబ సభ్యులకు యాజమాన్యం అందజేసింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి గణేష్‌బాబు, పరవాడ సీఐ మల్లికార్జునరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని పాడి రైతు మృతి

కశింకోట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నర్సింగబిల్లి దరి జాతీయ రహదారిపై కారు ఢీకొని పాడి రైతు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ మనోజ్‌కుమార్ తెలిపిన వివరాలివి. గ్రామానికి చెందిన కరణం సత్యారావు(54) రోజూ మాదిరిగానే పశువుల పాక వద్దకు వెళ్లేందుకు ఉదయం ఇంటి నుంచి బయలుదేరాడు. జాతీయ రహదారి దాటుతుండగా అనకాపల్లి నుంచి ఎలమంచిలి వైపు వెళుతున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో సత్యారావు తీవ్రంగా గాయపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు.

ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల సత్తా

- కొయ్యూరు మండలంలో 95 శాతం ఉత్తీర్ణత
- కాకరపాడు గురుకులంలో 98 శాతం నమోదు
- కేజీబీవీ శత శాతం... ప్రభుత్వ కళాశాలలో 90 శాతం పాస్

కొయ్యూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలో మండలంలో కాకరపాడు గురుకుల కళాశాల విద్యార్థులు 98 శాతం, కస్తూర్బా గాంధీ కళాశాల విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం గానూ కాకరపాడు గురుకుల కళాశాల విద్యార్థులు 93 శాతం, కస్తూర్బా విద్యాలయంలో 87 శాతం, ప్రభుత్వ కళాశాలలో 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కాకరపాడు గురుకుల కళాశాలలో నాలుగు గ్రూపులు (ఎంపీసీ, బైపీసీ, సీఈసీ) మొదటి సంవత్సరంలో 93 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 87 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే, ద్వితీయ సంవత్సరం సంబంధించి 108 మంది పరీక్షకు హాజరుకాగా, వారిలో 106 మంది ఉత్తీర్ణులయ్యారు. గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీ గ్రూప్‌లో ఎం. అయ్యప్ప స్వామి 864 మార్కులు సాధించి కళాశాల టాపరుగా నిలవగా, జి. రాజునాయుడు (ఎంపీసీ) 848 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. కస్తూర్బా విద్యాలయంలో (ఎంపీసీ) ప్రథమ సంవత్సరంలో 39 మంది విద్యార్థినులకుగానూ 34 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 33 మందికి గానూ శతశాతం ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం పరీక్షల్లో 370 మార్కులు. కె ఇందిర దేవి, 364 మార్కులు సాధించిన జి. పుష్ప ద్వితీయ సంవత్సర పరీక్షల్లో 832 మార్కులు సాధించి బి. గీంతాంజలి

అరకు గురుకులాల్లో ఆశాజనకం..

అరకులోయ:అరకులోయలో గిరిజన సంక్షేమశాఖ గురుకుల బాల, బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు మెరుగైన ఉత్తీర్ణత సాధించాయి. స్థానిక గిరిజన సంక్షేమశాఖ గురుకుల బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, హెచ్‌ఈసీల్లో 94 మంది విద్యార్థులకు గాను 73 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో ఈ మూడు గూపులకు గాను 90 మంది విద్యార్థులకు 73 మంది ఉత్తీర్ణుల య్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీటీసీ, బైపీసీల్లో పదిమందికి 900 మార్కులు దాటాయి. ఎంపీసీలో కళాశాల టాపర్‌గా దేవరాపల్లి మండలం కొత్తూరుకు చెందిన పాటిని రవీంద్ర 1000/951 మా ర్కులు సాధించారు. బైపీసీలో చింతపల్లి మండలం గడ్డివల్లికి చెందిన వంతల శ్రీకాంత్ 1000/ 962 మార్కులు సాధించారు. హెచ్‌సీలో పాంగి నాగ చైతన్య 1000/ 870 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో అరకులోయ మండలం గు గ్గుడు గ్రామానికి చెందిన కిల్లో సుశాంత్ 470/437 మార్కులు సాధించారు. యండపల్లివలసలోని గిరిజన సంక్షేమశాఖ గురుకుల బాలికల ఆశ్రమ జూనియర్ కళాశాలలోఎంపీసీ, బైసీసీ, హెచ్ఈసీ, సీఈసీలలో ద్వితీయ సంవత్సర ఇంటర్‌లో 227 మంది పరీక్షకు హాజరుకాగా, 186 మంది ఉత్తీర్ణులయ్యారు. 41 మంది ఫెయిల్ అయ్యారు. వీరిలో ఎంపీసీ, బైపీసీలకు చెందిన 116 మంది పరీక్ష రాకగా, 101 మంది ఉత్తీర్ణులయ్యారు. సీఈసీ,హెచ్‌ఈసీల్లో 116 మంది బాలికలు పరీక్ష రాయగా 85 మంది ఉతీర్ణుర్ణులయ్యారు. వీరిలో పాతపాడేరుకు చెందిన ఛాయాదేవి సెకెండ్ బైపీసీలో 1000/955 మార్కులు, చింతపల్లి మండలం తమ్మంగులకు చెందిన సుంద్రుమేధామీనాక్షి సెకెండ్ బైపిసిలో 1000/ 955 మార్కులు సాధించారు. జిమాడుగల మండలం తియ్యగుండంనకు చెందిన సీదరి విజయకుమారి సెకెండ్ సీఈసీ లో 1000 / 922 మార్కులు సాధించారు. ఇంటర్ బైపీసీ మొదటి సంవత్సరంలో అరకు కు చెందిన అడ్డుకట్ల సుస్మిత 440 మార్కులకు గాను 413, పెదబయలు మండలానికి చెందిన వెచ్చంగి జోత్సకుమారి మొదటి ఎంపీసీలో 470 మార్కులకు గాను 442 మా ర్కులు సాధించారు. మొదటి సంవత్సర హెచ్‌ఈసీలో వంటరి ధనలక్ష్మి 500/428 మార్కులతో పాటు సీఈసీలో పెట్టలి ధనప్రియ 500/ 418 సాధించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతంతమాత్రం

ప్రబుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 365 మంది బాల, బాలికలు పరీక్షలకు 124 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. రెండవ ఏడాదిలో 308 మందిలో 195 మంది మాత్రమే ఉతీర్ణత సాధించారు. కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపిసీకి చెందిన వి.సమీర 1000/ 853 మార్కుల సాధించారు.

795 మార్కులు సాధించిన జి. సంగీత కళాశాల టాపర్లుగా నిలిచారు. అలాగే 2024-25లో ప్రారంభమైన కొయ్యూరు ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి సీఈసీ, ఎంపీసీ గ్రూపులకు గానూ 28 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 18 మంది ఉత్తీర్ణులయ్యారు.వీరిలో పెంటకోట రేణుక (ఎంపీసీ) 345 మార్కులు సాధించి కళాశాల టాపరుగా నిలిచింది.

పాడేరు కళాశాలలో

పాడేరురూరల్: పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది ద్వితీయ ఇంటర్‌లో 69.93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ శరగడం శ్రీనివాసరావు తెలిపారు. 286 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 200 మంది (69.93) శాతం ఉత్తీర్ణులయ్యారన్నారు. ఎంపీసీలో 63 మందికి 41 మంది, బైపీసీలో 82 మందికి 66, హెచ్‌ఈసీలో 71 మందికి 36, సీఈసీలో 70 మందికి 57 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 222 మందికి 117 మంది 52.70 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపీసీలో 68 మందికి 43 మంది, బైపీసీలో 49 మందికి 26, హెచ్‌ఈసీలో 48 మందికి 17, సీఈసీలో 57 మందికి 31 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ద్వితీయ సంవత్సర ఒకేషనల్ విభాగంలో 93.13 శాతం ఉత్తీర్ణత లభించిందన్నారు. 102 మంది పరీక్షలకు హాజరు కాగా 95 మంది ఉత్తీర్ణులయ్యారు. సీఎస్ఈ గ్రూపులో 31 మందికి 30 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూపులో 40 మందికి 38 మంది, ఈఈటీ గ్రూపులో 31 మందికి 27 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. కంప్యూటర్ సైన్స్ విద్యార్థి పాలెపు కిష్ణ ఆశ్రిత్ 982/1000 మార్కులు, ఈఈటీలో అల్లంగి లాలిబాబు 950/1000, ఎంపీహెచ్‌డబ్ల్యూలో అల్లంగి బాగ్యలక్ష్మి, కోరాబు క్రిష్ణవేణి 935/1000 సాధించి కళాశాల టాపర్‌లుగా నిలిచారన్నారు. ప్రథమ సంవత్సర ఒకేషనల్ గ్రూపుల సీఎస్ఈ గ్రూపులో 26 మందికి 25 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూపులో30 మందికి 25 మంది, ఈఈటీ గ్రూపులో 24 మందికి 17 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. సీఎస్ఈ గ్రూపులో అంబిడి ప్రభాస్ 475/500, ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూపులో వంతాల భాను 465/500 మార్కులు సాధించి టాపర్‌లుగా నిలిచారన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.


ఆశ్రిత్ 982 ఒకేషనల్ విభాగం

జి.మాడుగులలో..

జి.మాడుగుల: ఇంటర్ ఫలితాల్లో మండలంలో గురుకుల కళాశాల మొదటి స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం విద్యార్థుల్లో 146 మందిలో 115 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 78.79 శాతం సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థుల్లో 144 మందిలో 131 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 90.97 శాతం నమోదైంది. ఇందులో ద్వితీయ సంవత్సరం విద్యార్థి తాంగుల దినేశ్, బైపీసీలో 942 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచాడు. ఇదే కళాశాల ఇం టర్ మొదటి సంవంత్సరం విద్యార్థి మర్రి ఏబుల్ ఎంపీసీలో 448 మార్కులతో ప్రథమ స్థానం సాధించాడు. కేజీబీవీలో మొదటి సంవంత్సరం విద్యార్థినులు 38కు 20 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 37మందికి 35 మంది విద్యార్థినులు ఉ త్తీర్ణత పొందారు. విద్యార్థిని డి.ప్రమీలరాణి బైపీసీలో 930 మార్కులు సాధించింది. ప్రభుత్వ కళాశాలలో అత్యల్పంగా ఉత్తీర్ణత శాతం నమోదైంది. మొదటి సంవత్సరం విద్యార్థుల్లో 190గాను 89 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 31 శాతం మాత్రమే సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 285లో 105 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సా ధించి 38 శాతంతో అత్యల్ప స్థాయిలో నమోదు చేశారు.


తాంగుల దినేశ్ (బైపీసీ/942)


డి.ప్రమీలరాణి (బైపీసీ/ 930)

చింతపల్లిలో 84.2శాతం ఉత్తీర్ణత

చింతపల్లి: మండలంలోని ప్రభుత్వ జూనియర్, గురుకులం, కేజీబీవీ కళాశాలల్లో 84.2శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 353 మందికి 274మంది, ద్వితీయ సంవత్సరం 177మందికి 165, ఏపీ గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరం 156మందికి 126, ద్వితీయ సంవత్సరం 149మందికి 145 ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో ప్రథమ సంవత్సరం 40మందికి 30, ద్వితీయ సంవత్సరం 27మందికి 26మంది ఉత్తీర్ణులాయ్యారు. వీరిని ప్రిన్సిపాళ్లు గోవిందరావు, రామేశ్వరం, సుమమాదురి అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థిని ఎస్. జ్యోతి 408, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 920, గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి పాంగి ఇస్సాకు 422, ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎంపీసీ విద్యార్థి షేక్ నజీర్ బాషా 914, కేజీబీవీలో ప్రథమ సంవత్సరం ఎంఈసీ విద్యార్థిని కొర్ర ఝాన్సీ 397, ద్వితీయ సంవత్సరం విద్యార్థిని గాం హర్షిత 847మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు.

హుకుంపేటలో

హుకుంపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 256 మంది పరీక్ష రాయగా,159 మం ది ఉత్తీర్ణత సాధిం చారు. 97 మంది ఫెయిలయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 216 మందికు 187 మంది ఉత్తీర్ణత సాధించగా, 30 మంది పరీక్ష తప్పారు. లావణ్య 1000 మార్కులకు 849 సాధించారు. కేజీబీవీలో మొదటి సంవత్సరంలో 40 మందిలో 38 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 38మందిలో 38 ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో ఎన్. శాంతి 1000లకు 883 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్‌గా నిలిచారు. జ్ఞానసాగర్ ఒకేషనల్ కాలేజీలో మొదటి సంవ త్సరంలో 20 మందికి 17 మంది, ద్వితీయ ఏడాదిలో 35మందికి 25 ఉత్తీర్ణత సాధించారు.


శాంతి 883

పెదబయలు మండలంలో..

పెదబయలు: గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో మండలం వెనుకంజలో నిలిచింది. ప్రభుత్వ గిరిజన గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 88 శాతం, ప్రథమ సంవత్సరంలో 66 శాతం ఉతీర్ణత సాధించినట్టు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఈశ్వరమ్మ తెలిపారు. 923 మార్కులతో ఎంపీసీలో పాడి చరణ్ కళాశాల టాపర్‌గా నిలిచారని చెప్పారు. కేజీబీవీ కళాశాల బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 88 శాతం, ప్రథమ సంవత్సరం బైపీసీలో 55 శాతం వచ్చిందని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. 848 మార్కులతో బి. ధనలక్ష్మి టాపర్ గా నిలిచారని చెప్పారు. జిల్లా పరిషత్ కళాశాలలో ప్రథమ సంవత్సరానికి43 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే అందులో ముగ్గురు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.


849 లావణ్య

డుంబ్రిగుడలో 92 శాతం ఉతీర్ణత

డుంబ్రిగుడ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 92 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ప్రిన్సిపాల్ ఎంవీఎస్ నాయుడు తెలిపారు. ఇంటర్ సెకెండ్ ఇయర్‌లో 180 మందికి 171 మంది ఉత్తీర్ణత సాధించగా 92 శాతం వచ్చిందని ఆయన పెర్కోన్నారు. ప్రథమ సంవత్సరం 190 మంది పరీక్షకు హజరుకాగా 115 మంది ఉత్తీర్ణత సాధించగా 60 శాతం వచ్చిందన్నారు.

కేజీబీవీలో 100 శాతం

స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయ కళాశాలలో 100 శాతం ఉత్తీర్ణత వచ్చిందని ప్రత్యేక అధికారిని భవాని తెలిపారు. ఫస్ట్ ఇయర్‌లో 38 మందికి 34 మంది ఉత్తీర్ణత సాధించగా, సెకెండ్ ఇయర్‌లో 37మందికి 37 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు.

జిల్లా స్థాయిలో ముంచంగిపుట్టు టాప్

ముంచంగిపుట్టు: ఇంటర్ మొదటి సంవత్సరంలో 87 శాతం, ద్వితీయ సంవత్సరంలో 94.6శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ కొండ స్వదొర తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 239 మందికి గాను 227 మంది పరీక్షలురాయగా, 198 మంది పాసయ్యారని, 29 మంది పాస్‌కాలేదని చెప్పారు. దితీయ సంవత్సరంలో 210 మందికి 210 మంది పాసయ్యారని 12 మంది ఫెయిలయ్యా రని తెలిపారు. ఎంపీసీ గ్రూప్‌కు చెందిన జి.భువనేశ్వరి 794 మార్కులతో కాలేజ్ టాపర్‌గా నిలిచింది. బైపీసీలో కెసోమనాథ్ 777 మార్కులతో రెండోవ స్థానంలోనిలిచాడు. ప్రథమ సంవత్సరం హెచ్‌ఈసీ గ్రూప్‌లో వి.నాగేంద్రప్రసాదు 411 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. సీఈసీలో వి.మహేష్‌బాబు 397 మార్కులతో రెండోవ స్థానంలో నిలిచాడు.


ముంచంగిపుట్టు కాలేజీ టాపర్ భువనేశ్వరి

సీలేరులో..

సీలేరు: జీకేవీధి మండలం సీలేరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 46 మందికి 37 మంది విద్యార్థులు,రెండవ సంవత్సరంలో 45 మంది విద్యార్థులకు 35 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ శంకరరావు తెలిపారు. మొదటి సంవత్సరంలో కె. సౌజన్య 416 మార్కులతో కాలేజీలో మొదటి స్థానం , కె.రాధ 405 మార్కులతో రెండవ స్థానంలో నిలిచారన్నారు. సెకండ్ ఇయర్‌లో పి. పావని 798లతో మొదటి స్థానం, వి. సంకీర్తన 770 మార్కులతో రెండవ స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు.

గూడెంకొత్తవీధిలో..

గూడెంకొత్తవీధి: స్థానిక ఏపీ గురుకులం బాలికలు, కేజీబీవీ కళాశాలల్లో ఇంటర్‌లో 97శాతం మంది విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారు. ఏపీ గురుకుల బాలికల కళాశాలలో ప్రథమ సంవత్సరం 144మందికి 135, ద్వితీయ సంవత్సరం 162మందికి 161, కేజీబీవీలో ప్రథమ సంవత్సరం 37మందికి 32, ద్వితీయ సంవత్సరం 35మందికి 35 విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారు. కేజీబీవీలో ద్వితీయ సంవత్సరం విద్యారిని జి.స్వీటి 844, ప్రథమ సంవత్సరం సింధు తులసి 382, గురుకుల బాలికల కళాశాలలో పూజారి దుర్గ రాజేశ్వరి 940 కళాశాల టాపర్లుగా నిలిచారు.

అనంతగిరిలో టాపర్‌గా వసంతలక్ష్మి

అనంతగిరి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు మిశ్రమ ఫలితాలు సాధించారు.. ప్రథమ సంవత్సరం 147 మంది పరీక్షలు రాయగా.. 55 ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం 130 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 95 మంది వరకు ఉత్తీర్ణత సాధించారు.. ఇందులో ఎంపీసీ విద్యార్థిని ప్రధాని వసంతలక్ష్మి 914 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచింది.. బైపీసీ విద్యార్థిని పీక శావతి 877, సీఈసీ విద్యార్థిని కెశైలజ 840, హెచ్‌ఈసీ పిహారిక 571 మార్కులతో సాధించారు.


శైలజ, హెచ్ఈసీ 840


పాంగి కవిత

కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి

- జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్


శ్రావణకుమార్‌కు బుద్ధుని వి గ్రహం అందిస్తున్నజీనబాడులో విద్యార్థులు

అనంతగిరి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలోనే గిరి గ్రామాల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలంలోని జీనబాడు, పినకోట, పెదకోట పంచాయతీల్లో శనివారం పర్యటించారు. గ్రామాల్లో గిరిజనులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా జీనబాడు ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి సౌకర్యాలపై విద్యార్థినులను అడిగితెలుసుకున్నారు.. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. అనంతరం బుద్ధుడు విగ్రహాన్ని శ్రావణ్‌కుమార్‌కు హెచ్ఎం మల్లీశ్వరి, విద్యార్థినులు అందజేశారు. అక్కడ నుంచి పినకోట, పెదకోట పంచాయతీలోని పలు గ్రామాల గిరిజనులతో మమేకమయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీనబాడు, పినకోట, పెదకోట, కివర్ల పంచాయతీల ప్రజల మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలపై దృష్టిసారిస్తానన్నారు. ఎన్నికల హామీలు నేరవేర్చేందుకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎనలేని కృషిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలోని టీడీపీ మండల అధ్యక్షుడు ఎ.బుజ్జిబాబు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కె.అప్పారావు, ప్రధాన కార్యదర్శి టి. ఆనందరావు, కార్యవర్గ సభ్యులు ఎం.జోగులు, లక్ష్మణరావు, దొన్ను, శ్యామ్, దేముడు, సూకరాజు, వాసు, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

'భూమన' వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి..

తిరుమల తిరుపతి దేవస్థానంలో గోశాలలోని గోవుల మృతిపై మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర‌రెడ్డి రెచ్చగొట్టే ధోరణిలో వ్యాఖ్యలు చేయడం సరికాదని రాష్ట్ర జీసీసీ చైర్మెన్ కిడారి శ్రావణ్‌కుమార్ మండిపడ్డారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గోశాలలో వంద ఆవులు వరకు చనిపోయాయంటూ భూమన చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేదన్నారు. వృద్ధాప్యం, ప్రసవం సమయంలో తదితర కారణాలతో గత మూడు నెలల్లో 40 వరకు ఆవులు మృతిచెందాయని చెప్పారు. కరుణాకరరెడ్డి హిందువుల మనోభావాలు దెబ్బతినేలా చేసిన వ్యాఖ్యలను వెనుక్కుతీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామాల్లో సమస్యలపై దృష్టి: ఎమ్మెల్యే


కాశీపట్నంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మత్స్యలింగం

అనంతగిరి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. మండలంలోని కాశీపట్నం పంచాయతీ కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే పర్యటించారు. డ్రైనేజీ సమస్యతతో సతమతవుతున్నామని గిరిజనులు ఆయన ముందు వాపోయారు. వెంటనే కార్యదర్శి రామస్వామిని పిలిపించి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు.. అలాగే, మండల పరిషత్ నిధులు రూ. లక్షలు వెచ్చించి, తాగునీటి సమస్యను పరిష్కరించినట్టు ఎంపీపీ శెట్టి నీలవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలోని వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొర్రా సూర్యనారాయణ, సర్పంచ్ అప్పారావు, నాయకులు సన్యాసిరావు, జానకిరామ్, కృష్ణ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇటుకల పండగ సందడి


గడ్డికాలనీలో గొడుగులను ప్రదర్శిస్తున్న గ్రామస్థులు

పెదబయలు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతగుంట పంచాయతీ గడ్డికాలనీలో శనివారం ఘనంగా ఇటుకల పండుగ జరుపుకున్నారు. ఏటా వ్యవసాయ పనులు ప్రారంభానికి ముందు గిరిజనులు ఈ పండగ నిర్వహిస్తారు. వారం రోజులపాటు మన్యంలో ఈ వేడుకతో ప్రత్యేకత సంతరించుకుంటుంది. గడ్డికాలనీలో గిరిజనులు కర్రలతో చేసిన భారీ స్థాయి గొడుగులను గ్రామంలో ప్రదర్శించారు. గ్రామస్థులు డప్పువాయిద్యాలతో అలరించారు. వారం రోజుల పాటు గ్రామంలో గ్రామ పెద్ద, పూజారులు పూజలు నిర్వహించి విత్తనాలను వారం చివరి రోజున అందరికీ పంచుతారు. ఈ విత్తనాలను తమ భూముల్లో చల్లిన తరువాతే రైతులు వ్యవసాయ పనులు మొదలు పెడుతారు. ఈ వారంరోజులూ మహిళలు రహదారులపై వాహనాలను ఆపి పజోర్ (డబ్బులు) వసూలు చేస్తారు. ఈ సమయంలో గ్రామంలో గల పురుషులంతా (చిన్నా పెద్దా) కలసి అడవిలో వేటకు వెళ్తారు.

హుకుంపేట: ఇటుకల పండగలో బాగంగా శనివారం హుకుంపేట సంతలో గిరిజన మహిళలు సందడి చేశారు. దుకాణాలవద్దకు వెళ్లి పండగ పాటలు పాడారు. చందాలు వసూలు చేశారు. మధ్యాహ్నం 12 గంటలు సమయంలో ఉరుములు, మెరుపులతో హడావిడి చేయడంతో సంతకు వచ్చిన జనాలు ఇబ్బంది ఎదుర్కొన్నారు.

సహజసిద్ధ జలవనరులను సంరక్షించుకోవాలి

- జలబిరాద్రి సంస్థ జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ


దేశీయ విత్తనాల మొక్కల నాటుతున్న జలబిరాద్రి సంస్థ జాతీయ కన్వీనర్

చింతపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సహజసిద్ధ జలవనరులను సంరక్షించుకుని వ్యవసాయానికి అనువుగా మలుచుకోవాలని జలబిరాద్రి సంస్థ జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ అన్నారు. శనివారం లంబసింగి పంచాయతీ రావిమానుపాకలు గ్రామంలో సిఫా ట్రస్టు నిర్మించిన చెక్ డ్యామ్‌ని ఆయన ప్రారంభించారు. గిరిజన రైతులకు దేశీయ విత్తనాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, గ్రామానికి చెందిన గిరిజన రైతు కర్రయ్య సలహామేరకు సిఫా ట్రస్టు సీఈవో డాక్టర్ శశి ప్రభ, గ్రీన్ క్లైమెట్ టీం ఎన్‌జీవో వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం ఆదివాసీలతో కలిసి చెక్ డ్యామ్ నిర్మించడం అభినందనీయమన్నారు. ఈచెక్ డ్యామ్ వల్ల 14 గిరిజన కుటుంబాలకు చెందిన 46ఎకరాలకు సదుపాయం అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. దేశీయ విత్తనాలను గిరిజన రైతులు కాపాడుకోవాలన్నారు. సిఫా సంస్థ సీఈవో డాక్టర్ శశి ప్రభ మాట్లాడుతూ లంబసింగి పంచాయతీలో 12గ్రామాలను దేశీయ విత్తన పంట సాగు గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నా రు.ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమెట్ టీఎం ఎన్‌జీవో వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం, లంబసింగి సర్పంచ్ శాంతకుమారి, ఎంపీటీసీ సభ్యులు నాగమణి, సిఫా సంస్థ ప్రతినిధులు నర్సింగ్, రామలక్ష్మి, జనసేన నాయకులు సీతారామ్, ఉగ్రంగి లక్ష్మణరావు పాల్గొన్నారు.

రిటైర్డ్ డీఎంహెచ్‌వో మహేశ్వరరావు సేవలు అభినందనీయం

చింతపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన పశ్చిమగోదావరి జిల్లా డీఎంహెచ్‌వో డి. మహేశ్వరరావు సేవలు అభినందనీయమని పాడేరు డీఎంహెచ్‌వో డాక్టర్ జమాల్ బాషా అన్నారు. శనివారం లోతుగెడ్డ జంక్షన్‌లో రిటైర్డ్ డీఎంహెచ్‌వో ఏర్పాటు చేసిన క్లినిక్ వద్ద ఆయనకు పాడేరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత దేవి, చింతపల్లి ఆస్పత్రి సూపరింటెండెంట్ ఇందిరా ప్రియాంకతో కలిసి సన్మానించారు. ఈసందర్భంగా పాడేరు డీఎంహెచ్‌వో మాట్లాడుతూ లంబసింగి పంచాయతీ లబ్బంగి చెందిన డాక్టర్ మహేశ్వరరావు తోటి ఆదివాసీలకు సేవలందించాలనే లక్ష్యంతో మన్యంలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆదిత్య కీర్తి, ఏరియా ఆస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, ఆప్టోమెట్రిస్టు జగన్, ఎల్‌టీ అనిల్ పాల్గొన్నారు.

గంజాయితో ఇద్దరి అరెస్టు

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జోలాపుట్టు పంచాయతీ లబ్బూరు జంక్షన్ సమీపంలో శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీసులు 10 కేజీల గంజాయితో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.స్థానిక ఎస్ఐ జె.రామకృష్ణ అందించిన వివరాలివి.. ముందస్తు సమాచారంపై లబ్బూరు జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపడుతుండగా ఒడిశా వైపు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న ముగ్గురు పోలీసులను చూసి వారు పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు చాకచక్యంగా ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. బైక్‌పై రవాణా చేస్తున్న 10 కేజీల గంజాయి, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లు ఒడిశా రాష్ట్రం కలహండి జిల్లా పట్నా బ్లాక్ హచ్చల పంచాయతీ గొంటిగూడ గ్రామానికి చెందిన హేమంత్ నాయక్, హచ్చలకు చెందిన బైలోచన్ నాయక్‌లుగా విచారణలో తెలిసింది. ఒడిశాలోని పనసపుట్టుకు చెందిన దిబా హంతల్ పరారీలో ఉన్నట్టు ఎస్ఐ చెప్పారు.

'గిరిజనేతరులకు ఉద్యోగం తగదు'

సీలేరు, ఏప్రిల్ 12 , (ఆంధ్రజ్యోతి): జీకేవీధి మండలం సీలేరు ఏపీ జెన్‌కోలో ఇటీవల కాంట్రాక్టు లేబర్ పోస్టుకి గిరిజనేతర యువతికి కేటాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ, స్థానిక ఏపీ జెన్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డికి శనివారం ఆదివాసీ దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొర్రా మార్క్‌రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూతూ కాంట్రాక్టు లేబర్ ఉద్యోగం స్థానిక గిరిజనులకు కేటాంచాలని, లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అలాగే సీలేరులో నూతనంగా నిర్మించే పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు పనులను అడ్డుకుని దశల వారీగా నిరసనలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌ఓ సభ్యులు సిరుపతి, దేవా, చంద్రయ్య, బొజ్జ తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులతో కూడిన వర్షంతో నష్టం

కొయ్యూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి) శనివారం సాయింత్రం ఈదురు గాలలతో కూడిన వర్షానికి బూదరాళ్ల పంచాయతీ గొర్రెలమెట్ట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పై కప్పు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో పాఠశాల రికార్డులు తడిసిపోయాయి . తక్షణం ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని సర్పంచ్ ముత్యాలమ్మ కోరారు. వర్షానికి పలు చోట్ల చెట్టు కొమ్మలు విరిగి పోవటమే కాకుండా విద్యుత్‌కు సరఫరాకు అంతరాయం నెలకొంది. ఇకపై పాఠశాల నిర్వహణకు తగిన వసతి లేకుండా పోయింది.

గూడెంకొత్తవీధి: మండలంలో ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విడతల వారీగా కుండపోత వర్షం కురిసింది. రహదారులన్నీ వాగులను తలపించాయి. పొలాల్లో వర్షపు నీరు చేరుకున్నది. వర్షంతో మామిడి కాయలు రాలిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

అనంతగిరి: మండలంలోని బైడ-జంగిల్‌బెల్స్ మధ్యలో శనివారం సాయింత్రం కురిసిన భారీ వర్షంతో పాటుగా ఈదురుగాలులకు భారీచెట్టు విరిగిపడింది.. దీంతో ట్రాఫిక్ అంతరాయం నెలకొనడంతో స్థానిక ఎస్ఐ. శ్రీనివాసరావు సిబ్బంది ఘటనస్థలానికి పంపించి, చెట్టు తొలగింపు చర్యలు చేపట్టారు. దీంతో ఘాట్‌రోడ్డులో వాహన రాకపోలను పునరుద్ధరించారు.


గొర్రెలమెట్టలో గాలులకు శిథిలమైన పాఠశాల పైకప్పు


అనంతగిరి ఘాట్ రోడ్డులో కూలిన చెట్టు

గంజాయిపై ప్రత్యేక నిఘా: ఎస్ఐ

చింతపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గంజాయి, మావోయిస్టులపై ప్రత్యేక నిఘా పెట్టామని స్థానిక ఎస్సై వెంకట రమణ అన్నారు. శనివారం స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద సీఐ ఎం. వినోద్ కుమార్ పర్యవేక్షణలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలపై వాహనచోదకులకు అవగాహన కల్పించారు.

ఆస్పత్రుల్లో ప్రసవాలు శ్రేయస్కరం

సీలేరు, ఏప్రిల్ 12, (ఆంధ్రజ్యోతి) : జీకేవీధి మండలం ధారకొండ పీహెచ్‌సీలో శనివారం గర్భిణులకు వైద్యాధికారి డీకె హిమబిందు ప్రత్యేక వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలనిసూచించారు. ఆసుపత్రిలో ప్రసవంతో తల్లీ, బిడ్డల ఆరోగ్యానికి ఢోకా ఉండదని సూచించారు. గర్భిణులు ప్రతీ నెలా ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలను చేయించుకోవాలన్నారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి ల్లో గర్భిణులకు పూర్తిస్థాయి వసతి గృహాలు అందుబాటులో ఉన్నట్టు ఆమె పేర్కొన్నారు.

సంగోడిలో ధ్వజ స్తంభం ప్రతిష్ఠ

పాడేరురూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని మినుములూరు పంచాయతీ సంగోడి గ్రామంలోని పార్వతీ సమేత సిద్ధి సంగమేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మకుమారీస్ గ్రామ శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం జీవ ధ్వజస్తంభం, ఆలయ ప్రాంగణంలో నవగ్రహాలు, కాలభైరవుడు, చండీశ్వరుడు, దక్షిణామూర్తి, జంట నాగులు విగ్రహాల ప్రతిష్ఠ కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. తెనాలికి చెందిన వేద పండితులు మామిళ్లపల్లి వెంకట సుబ్బరాయ శర్మ ఆధ్వర్యంలో పండితులతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. సర్పంచ్ లంకెల చిట్టమ్మ, ఉపసర్పంచ్ సోములమ్మ, టీడీపీ పాడేరు ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి, జనసేన నేత పంపూరు గంగులయ్య దారెల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, కొట్టగుళ్లి సింహాచలం నాయుడు, కె.రామారావు, సీహెచ్.సరస్వతీదేవి, తహసీల్దార్ వంజంగి త్రినాథరావు నాయుడు, బ్రహ్మకుమారీస్ ఇన్‌చార్జిలు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

'వ్యాపారులు మోసాలకు పాల్పడితే క్షమించం'

హుకుంపేట ఏప్రిల్ 12 ఆంధ్రజ్యోతి; వ్యాపారులు తూనికలు కొలతల్లో, కల్తీ విక్రయాలతో గిరిజనులను మోసగిస్తే క్షమించేదిలేదని పెసా కమిటీ మండల అధ్యక్షులు చపాలి శంకరరావు హెచ్చరించారు. శనివారం జరిగిన హుకుంపేట సంతలో ఈ కమిటీ సభ్యులు దుకాణాల వద్దకు వెళ్లి పరిశీలించారు. నూనె, కారం, సబ్బులు, పప్పు, ఇతర వస్తువులను తనిఖీ చేశారు. చేపలు, మాంసం విక్రయాల తీరును పరిశీలించారు. ఈ కార్య క్రమంలో పెసా ఉపాధ్యక్షుడు అప్పాల కొండ బొంజుబాబు, సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో మిశ్రమ ఫలితాలు

జిల్లాలోని నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల పరిధిలోని కళాశాలల్లో ఇంటర్మీడియట్ పరీక్షల్లో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. కొన్ని కళాశాలలు టాప్‌లో నిలవగా, మరికొన్ని కళాశాలలు డీలా పడ్డాయి.

పలు కళాశాలలు ఉత్తమం.. మరికొన్ని కళాశాలలు అధమం



రావికమతం: ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న మరుపాక మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్

నర్సీపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నర్సీపట్నం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఫలితాలలో 182 మంది పరీక్షలు రాయగా 96 మంది ఉత్తీరణ సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 162 మందికి 107 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ గ్రూపు ద్వితీయ సంవత్సరంలో ఎస్‌కే.హసీనా 969, వందిరి జ్యోతి 942, బైపీసీ గ్రూపులో లాలం మధు ప్రయాంక 957, మొదటి సంవత్సరం ఎంపీసీలో లీలావతి 449, ఎం.దేవీప్రియ 444 మార్కులు, బైపీసీలో టి.భార్గవి 412 మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ ఎ.శోభ విద్యార్థులను అభినందించారు. అలాగే ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాలో ఒకేషనల్ విభాగంలో ప్రథమ సంవత్సరం 128 మంది హాజరుకాగా 91 మంది, ద్వితీయ సంవత్సరం 131 హాజరుకాగా 101 మంది ఉత్తీర్ణ సాధించారు. ఎంపీసీ గ్రూప్‌లో ఎన్.స్ఫూర్తి 952 మార్కులు సాధించింది.

నర్సీపట్నం రిషి కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎన్.రేణుకదేవి, పీడీఎస్ఎన్.చరణ్‌కుమార్, జ్యోతి కన్వర్ రాజ్‌పురోహిత్ 465 మార్కులు, పి.శ్రీదేవి, వి.ఈశ్వర్ 464 మార్కులు సాధించారు. బైపీసీలో వి.తేజస్విని 435 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూపులో వి.మహిమజ్యోతి, పీఆర్ఎం.పురేక్ష 986, టి.శ్యామ్‌సాయి, కె.దుర్గాగాయత్రి 985, బైపీసీ గ్రూపులో యు.ప్రనతి 986 మార్కులు సాధించారు. కరస్పాండెంట్ కె.సతీశ్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. అలాగే శ్రీవిద్య కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఫలితాలలో బీమవరపు రోహిత్ 986, ఎస్.ప్రేమవర్షిత 985, కోటంశెట్టి కాత్యాయిని 978, బి.ప్రదీప్ 977, ఎన్.గౌతమ్ 975, బైపీసీ గ్రూప్‌లో ఎయమున 986, సుమగాయత్రి 970 మార్కులు సాధించారు. విద్యార్థులు కరస్పాండెంట్ గాడి సత్యవతి, డైరెక్టర్ దొరబాబు అభినందించారు. వివేకనంద జూనియర్ కళాశాలలో బైపీసీలో పి.హర్షిక 976, ఇ.లావణ్య 966 మార్కులు సాధించారు. విద్యార్థులను కరస్పాండెంట్ ఏఎన్ఎస్‌జీ దొరబాబు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ప్రగతి జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎస్.శ్రీ చందన 464, ఎన్.దినేష్ 464, బైపీసీలో బి.మాదవి 434, వి.భారతి 433, పి.ప్రసన్న 433 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎపీసీలో సీహెచ్ మనోజ్ఞ 984, బైపీసీలో పి.జోతిర్మయిదేవి 983 మార్కులు సాధించారు. విద్యార్థులను కరస్పాడెంట్ యు.సత్తిబాబు, ప్రిన్సిపాల్ ఎ.బాబ్జీ అభినందించారు. ఏబీఎం కళాశాలలో ఒకేషనల్ వెటనరీ విభాగంలో ఇ.జాహ్నవి 970, జి.చిన్న 961 మార్కులు సాధించారు. కరస్పాండెంట్ గిరిబాబు అభినందించారు.

కృష్ణాదేవిపేటలో...



జీఎల్.శంకర్ (ఎంపీసీ 929)

కృష్ణాదేవిపేట: గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలు ఉత్తమ ప్రతిభకనబర్చారు. ఈ ఏడాది 190 మంది పరీక్షలు రాయగా 142 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ప్రథమ సంవత్సరం 99 మందికి 75 మంది (79 శాతం) ఉత్తీర్ణత కాగా, ద్వితీయ సంవత్సరం 91 మందికి 67 మంది (79.7శాతం) ఉత్తీర్ణులయ్యారు. వీరిలో జీఎల్.శంకర్ (ఎంపీసీ) 929 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచినట్టు ప్రిన్సిపాల్ కె.శ్రీహరి తెలిపారు. సెకెండ్ ఇంటర్ ఫలితాల్లో ఈ కళాశాల జిల్లాలో టాపర్‌గా నిలిచింది. టాపర్‌గా నిలిచిన లోవ శంకర్, ద్వితీయ స్థానం సాధించిన సిహెచ్.సుప్రియను పిన్సిపాల్ కె.శ్రీహరి, ఆదనవు ప్రిన్సిపాల్ గంగరాజు అభినందించారు.

గొలుగొండలో...

గొలుగొండ: మండల కేంద్రంలోని బీఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 68 మంది పరీక్షలకు హాజరుకాగా 61 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే రెండో సంవత్సరంలో 40 మంది ఉత్తీర్ణులయ్యారు.కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఎంపీహెచ్‌డబ్ల్యూ 34 మందికి 33 మంది, రెండో సంవత్సరం 37 మందికి 37 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ సుధ, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు తెలిపారు.

మాకవరపాలెంలో...

మాకవరపాలెం: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థులు ప్రతిభ చూపారు. 78 మంది పరీక్షలు రాయగా 63 మంది ఉత్తీర్ణులయ్యారు. 81 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ భారత్‌శ్రీ తెలిపారు. అలాగే మొదటి సంవత్సరంలో 59 మంది పరీక్షలు రాయగా 30 మంది ఉత్తీర్ణులయ్యారు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో మొదటి సంవత్సరంలో 29 మందికి 26 మంది, రెండో సంవత్సరంలో 32 మందికి 31 మంది ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రత్యేకాధికారి త్రివేణి తెలిపారు.

నాతవరంలో...



పుష్పరేఖ (ఎంపీసీ 979)

నాతవరం: మండల కేంద్రానికి చెందిన చీపురువల్లి పుష్పరేఖా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించింది. గాజువాక స్టీల్‌ప్లాంట్‌లో చదిన పుష్పరేఖాకు (ఎంపీసీ 979) వచ్చాయి. ఆమె నాతవరంలో పదో తరగతి చదివి, 95 శాతం మార్కులు తెచ్చుకున్నారు.

చోడవరంలో...

చోడవరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా ఫలితాలు అంతంతమాత్రంగానే వచ్చాయి. ప్రథమ సంవత్సరంలో 17 శాతం, ద్వితీయ సంవత్సరంలో 36 శాతం ఉత్తీర్ణత లభించింది. ఎంపీసీలో 30 మందికి ఐదుగురు, బైపీసీలో 33కి 11 మంది, సీఈసీలో 35కి ముగ్గురు, హెచ్‌ఈసీలో 35కి నలుగురు పాసయ్యారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 28 మందికి 15 మంది, బైపీసీలో 51కి 16 మంది, సీఈసీలో 33కి పది మంది ఉత్తీర్ణత సాధించారు. హెచ్‌ఈసీలో 35కి 12 మంది పాసయ్యారు.

రోలుగుంటలో...

రోలుగుంట: మండలంలోని కేజీబీవీ విద్యాలయం విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఈ విద్యాలయంలో ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సు మాత్రమే ఉంది. మొదటి ఏడాది పరీక్షకు 38 మంది హాజరు కాగా 32 మంది ఉత్తీర్ణ సాధించారు. మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం 84 శాతం వచ్చింది. అలాగే ద్వితీయ సంవత్సరం సంబంధించి 33 మంది విద్యార్థులు హాజరు కాగా 33 మంది ఉత్తీర్ణులై శత శాతం ఉత్తీర్ణత శాతం నమోదు చేశారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఆర్.భవానీ 973/1000, వై.యమున 963/1000 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ తులసీ తెలిపారు.

అలాగే జూనియర్ కళాశాలకు సంబంధించి మొదటి సంవత్సరం పరీక్షకు 143 మంది పరీక్షకు హాజరు కాగా 90 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ అప్పలరాజు తెలిపారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 158 మంది హాజరు కాగా, 121 మంది ఉత్తీర్ణులయ్యారని, 77 శాతం వచ్చిందని ఆయన చెప్పారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎం.గౌతమి 986/1000, మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎం.మేధశ్రీ 459/470 మార్కులు సాధించినట్టు తెలిపారు.

రావికమతంలో...



మౌనిక (బైపీసీ 971)



జోత్స్న (ఎంపీసీ 970)

రావికమతం: ఇంటర్ పరీక్షా ఫలితాల్లో మరుపాక మోడల్ కళాశాల, కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల, గర్నికం కేజీబీవీ విద్యార్థులు సత్తా చాటారు. మరుపాక మోడల్ కళాశాలలో ప్రథమ ఇంటర్‌లో 90 మంది పరీక్షలు రాయగా, 83 మంది ఉతీర్ణత (92 శాతం) సాధించారు. ఎంపీసీలో ఎం.సాయిలక్ష్మి 470కి 440 మార్కులు, బైపీసీలో ఆర్.సెప్రియ 440కి 429 మార్కులు, సీఈసీలో కె.ప్రవళిక 500 మార్కులకు 459 సాధించారు. ద్వితీయ ఇంటర్‌లో 85 మంది పరీక్షలు రాయగా 81 మంది ఉతీర్ణత సాధించారు. ద్వితీయ ఇంటర్‌లో రేణం మౌనిక (బైపీసీ) 971 మార్కులు, జి.జోత్స్న (ఎంపీసీ) 970, ఆర్.సత్యవేణి (సీఈసీ) 939 మార్కులు సాధించారు. గర్నికం కేజీబీవీలో ప్రథమ ఇంటర్ బైపీసీలో 38కి 31 మంది, ద్వితీయ ఇంటర్ బైపీసీలో 35 మందికి 32 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ ఇంటర్ బైపీసీలో ఎస్.రేవతి 433 మార్కులు, ద్వితీయ ఇంటర్ బైపీసీలో అశ్విని 969 మార్కులు సాధించారు. కొత్తకోట జూనియర్ కళాశాలలో ఫలితాలు వెనకబడింది. ప్రథమ ఇంటర్‌లో 77 మంది పరీక్షలు రాయగా కేవలం 22 మంది మాత్రమే ఉత్తీర్ణలైయారు. ఇక్కడ ఎంపీసీలో 12 మందికి 12 మంది పరీక్షలు తప్పారు. ద్వితీయ ఇంటర్‌లో 107 మందికి 72 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్‌లో మొదటి సంవత్సరం విద్యార్థులు 18 మందికి తొమ్మిది మంది పాసయ్యారు.ద్వితీయ సంవత్సరంలో 24 మందికిగాను 15 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ కళాశాల అన్నింట వెనకబడి ఉంది.

బుచ్చెయ్యపేటలో...

బుచ్చెయ్యపేట: మండలంలోని వడ్డాది కేజీబీవీ విద్యార్థినులు సత్తాచాటారు. ఇంటర్ బైపీసీ మొదటి సంవత్సరంలో 80 శాతం, ద్వితీయ సంవత్సరంలో శతశాతం ఉత్తీర్ణతతో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా నిలిచారు. మొదటి సంవత్సరం 40మంది హాజరుకాగా 32 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం బైపీసీలో 440 మార్కులకు 417 మార్కులు, వై.స్వాతి, పి.అన్నపూర్ణ 412, ఎస్.మోహన, విజయకుమారి 411 మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారు. బైపీసీ ద్వితీయ సంవత్సరం 35 మంది విద్యార్థినులు హాజరుకాగా 35 మంది ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో వెయ్యి మార్కులకుగాను ఎ.వెంకటపద్మ 966 మార్కులు, కె.లోహిత 947 మార్కులు, యు.గణేశ్వరి 932 మార్కులు సాధించారు. వీరిని పీవో అన్నపూర్ణ, సిబ్బంది అభినందించారు. అలాగే మండలంలోని వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 64 మందికిగాను 20 మంది ఉత్తీర్ణత సాధించారు. పత్తి రమ్య ఎంపీసీ గ్రూపులో 844 మార్కులు, సీఈసీ గ్రూపు నుంచి రేవతి 808 మార్కులు, బైపీసీ నుంచి ఎలకా ఆశ్లేష 792 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో కాలేజీ విద్యార్థులు 78 మంది హాజరు కాగా 22 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం సీఈసీలో ఎ.నాగపూర్ణేశ్వరరావు 354 మార్కులు, బైపీసీలో జి.శాంతి 339, ఎంపీసీ గ్రూపులో పినబోయిన కోకిల 268 మార్కులు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ వైవీఎల్.అన్నపూర్ణ, సిబ్బంది అభినందించారు.

మాడుగులలో...



మండల టాపర్ మేరీ స్పందన

మాడుగుల రూరల్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరంలో 45 శాతం, ద్వితీయ సంవత్సరం 57.4 శాతం ఉత్తీర్ణతను సాధించింది. ప్రథమ సంవత్సరంలో 218 మంది పరీక్షలకు హాజరవ్వగా 99 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 214 మంది హాజరవ్వగా 123 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపు ఎం.వైష్ణవి 417 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో బైపీసీ గ్రూపు గుమ్మాల ఇందు 850 మార్కులు సాధించి ప్రథమ స్థానం దక్కించుకుంది. అలాగే డి.సురవరం కేజీబీవీ మండల టాపర్‌గా నిలిచింది. ఇక్కడ ఇంటర్ బైసీపీ గ్రూపులో ప్రథమ సంవత్సరం 95 శాతం, ద్వితీయ సంవత్సరం 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 19 మంది పరీక్షకు హాజరవ్వగా 18 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 18 మందికి 16 మంది పాసయ్యారు. ఇందులో ప్రథమ సంవత్సరంలో కె.ఉమాదేవి 409 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో పిల్లా మేరీ స్పందన 931 మార్కులు తెచ్చుకుని మండల టాపర్‌గా నిలిచింది.

చీడికాడలో...



జాహ్నవి (బైపీసీ 867)

చీడికాడ: మండల కేంద్రంలోని కేజీబీవీ, మంచాల మోడల్ స్కూల్, కోనాం గురుకుల బాలికల పాఠశాలల్లో ఇంటర్ విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు 80 శాతానికిపైగా ఉత్తీర్ణత సాధించారు. వీరిలో మంచాల మోడల్ స్కూల్‌కి చెందిన బి.జాహ్నవి ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో వెయ్యి మార్కులకు 967 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. మంచాల మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం 49 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 38 మంది ఉత్తీర్ణులయ్యారు. 80 శాతం ఫలితాలు వచ్చాయి. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 53 మంది పరీక్షకు హాజరుకాగా 46 మంది పాసై 87 శాతం సాధించారు. అలాగే చీడికాడ కేజీబీవీకి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం 38 మంది పరీక్షలు రాయగా 38 మంది ఉత్తీర్ణులై శతశాతం పర్సంటేజీ సాధించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 16 మంది పరీక్షలు రాయగా 13 మంది పాసై 81 శాతం సాధించారు. కోనాం బాలయోగి గురుకుల పాఠశాల నుంచి ఇంటర్ మొదటి సంవత్సరంలో 46 మంది పరీక్షలు రాయగా, 33 మంది ఉత్తీర్ణులై 72 శాతం వచ్చింది. ద్వితీయ సంవత్సరం 36 మంది పరీక్షలు రాయగా 33 మంది పాసై సుమారు 92 శాతం సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వివిధ పార్టీల నాయకులు, ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు అభినందించారు.

కె.కోటపాడులో...



హాసిని (బైపీసీ 959)

కె.కోటపాడు: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో కె.కోటపాడు కళాశాల విద్యార్థులు 75 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 60 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 36 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ద్వితీయ సంవత్సరం 57 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 43 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. బైపీసీ గ్రూపులో హాసిని 959 మార్కులు సాధించగా, సీఈసీ గ్రూపులో మామిడి పద్మ 910 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన కళాశాల విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

దేవరాపల్లిలో...



నందిని (ఎంపీసీ 460)



దివ్య (ఎంపీసీ 961)

దేవరాపల్లి: ఇంటర్ ఫలితాల్లో కస్తూర్బాగాంధీ విద్యార్థినులు సత్తా చాటారు. ఎంపీసీ మాత్రమే ఉన్న ఈ విద్యాలయంలో ప్రథమ సంవత్సరం ఇంటర్ 34 మంది పరీక్షకు హాజరుకాగా 29 మంది ఉత్తీర్ణత (85.29 శాతం) సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 23 మంది పరీక్షలు రాయగా 22 మంది (96 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో యాదగిరి నందిని 460 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో గండేపల్లి దివ్య 961 మార్కులు సాధించారు. తెనుగుపూడి బీఆర్.అంబేడ్కర్ బాలుర గురుకుల విద్యాలయంలో ప్రథమ సంవత్సరం ఎంపీసీ నుంచి 57 మంది పరీక్షలకు హాజరు కాగా 54 మంది పాసయ్యారు. ద్వితీయ సవంత్సరం ఎంపీసీ నుంచి 33 మందిలో 21 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం బైపీసీ నుంచి 50 మందిలో 49 మంది ఉత్తీర్ణులు కాగా, ద్వితీయ సంవత్సరం బైపీసీ నుంచి 28 మందిలో 21 మంది పాసయ్యారు. వారిలో ప్రథమ సంవత్సరం బైపీసీలో ఆర్.అవినాష్ 401, ఎంపీసీలో 325, ద్వితీయ సంవత్సరం బైపీసీలో కెచంటి 923 మార్కులు సాధించారు.

దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో వెనక బడింది. ఈ కళాశాల నుంచి ఫస్ట్ ఇంటర్ బైపీసీలో 21 మందిలో ఐదుగురు, ఎంపీసీలో 22 మందిలో ఆరుగురు, హెచ్‌ఈసీలో 26 మందిలో నలుగురు, సీఈసీలో 21 మందిలో ఒక్కరు మాత్రమే పాసయ్యారు. సెకండ్ ఇంటర్ బైపీసీలో 22 మందిలో ఐదుగురు, ఎంపీసీలో 22 మందిలో ఎనిమిది మంది, హెచ్‌ఈసీలో 15 మందికి తొమ్మిది మంది, సీఈసీలో 18 మందిలో 13 మంది పాసయ్యారు. మొదటి సవంత్సరం ఇంటర్‌లో 18 శాతం, రెండో సంవత్సరంలో 45.45 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు.

ఘనంగా పరదేశమ్మ పండుగ

మాకవరపాలెం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దిపాలెం, పాపయ్యపాలెం, చామంతిపురం గ్రామాల్లో పరదేశమ్మ పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. మూడు గ్రామాల్లో ఉన్న ఆలయాల వద్ద ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే చిడతలు, నేల డాన్సులు ప్రదర్శించారు. ఆయా గ్రామాల్లో రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శ్మశానవాటిక నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న కూటమి నాయకులు

కృష్ణాదేవిపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గొలుగొండ మండలంలోని సీహెచ్.నాగాపురం గ్రామంలో శ్మశానవాటిక నిర్మాణానికి టీడీపీ, జనసేన నాయకులు శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ శ్మశానవాటిక నిర్మాణానికి స్పీకర్ చింతకాయ అయ్యన్నపాత్రుడు రూ.10 లక్షలు మంజూరు చేశారని టీడీపీ సీనియర్ నేత బొప్పన ప్రసాద్ తెలిపారు. . ఈ నిధులతో పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సేనాపతి వరహాలబాబు, బొప్పన ప్రసాద్, గణేశ్, గలాసుల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా శ్రీనివాసరావు



శ్రీనివాసరావు

చీడికాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా ఖండివరం గ్రామానికి చెందిన సుంకరి శ్రీనివాసరావును పార్టీ అదిష్ఠానం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర కమిటీ నుంచి తనకు ఉత్తర్వులు అందాయని చెప్పారు. తన నియామకానికి కృషిచేసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఆయన సీడీసీ చైర్మన్‌గా కూడా పనిచేస్తున్నారు.

కంటి వైద్య శిబిరం రేపు

చీడికాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఈ నెల 14న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని ఇట్స్‌మై విలేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు బొబ్బిలి మధు శనివారం తెలిపారు. విశాఖ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఉదయం 9 గంటలకు ఈ శిబిరం ప్రారంభమవుతుందని, మధ్యాహ్నం వరకూ కొనసాగుతుందని చెప్పారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డుతో రావాలని కోరారు.

నేడు వేణుగోపాలస్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ

దేవరావల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగయ్యపేట శివారు సీతంపేటలో ఆదివారం గోణుగోపాలస్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ జరగనుందని శ్రీకృష్ణ సేవా సమితి సభ్యులు తెలిపారు. ఉదయం గణపతి పూజ, మండప పూజ, హోమాలు, రుద్రాభిషేకం నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం అన్న సమారాధన జరుగుతందని వారు తెలిపారు.

మాజీ ఉప సర్పంచ్ మృతి



లాలం సర్వం (ఫైల్)

మాకవరపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మాకవరపాలెం మాజీ ఉప సర్పంచ్, టీడీపీ సీనియర్ నేత లాలం సర్వం శనివారం గుండెపోటుతో మృతి చెందారు. సర్వంకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సర్వం మృతి పార్టీకి తీరని లోటుని స్థానిక టీడీపీ నాయకులు పేర్కొన్నారు. కాగా ఓ పత్రికలో విలేకరిగా కూడా సర్వం పనిచేస్తున్నారు. దీంతో మాకవరపాలెం, నర్సీపట్నం విలేకరులు ఆయనకు నివాళులర్పించారు.

సారాతో ఒకరి అరెస్టు

దేవరాపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలో రైవాడ శివారు బేతపూడి పరిసర ప్రాంతాల్లో నాటుసారా స్థావరాలపై శనివారం దాడులు చేసినట్టు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కేవీ.పాపునాయుడు తెలిపారు. ఈ దాడిలో అదే గ్రామానికి చెందిన ఉగ్గిన శివ నుంచి 12 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి నిందితుడ్ని కోర్టులో హాజరుపర్చినట్టు ఆయన చెప్పారు.

ఘనంగా శోభా యాత్ర

మాడుగుల రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేజేపురంలో శనివారం బాలాంజనేయస్వామి తీర్థమహోత్సవం సందర్భంగా శోభా యాత్ర నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు రాపేటి రామకొండారావు, సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో ఈ యాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా భజన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటరావు, అప్పారావు, జగదీశ్, సంతోశ్, రమణబాబు పాల్గొన్నారు.

ఉరుములతో జల్లులు

కృష్ణాదేవిపేట: కృష్ణాదేవిపేట, చోద్యం, నాగాపురం, కొంగసింగి, పాతకృష్ణాదేవిపేట తదితర గ్రామాల్లో శనివారం ఉరుములతో కూడిన చిరుజల్లు పడ్డాయి. ఉదయం నుంచి ఎండతో అల్లాడిన ప్రజలకు వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ఊరట చెందారు.

సీఎం చంద్రబాబు దృష్టికి ప్రైవేటు డిగ్రీ కళాశాలల సమస్యలు



సీఎం చంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమానులు

చోడవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యం సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జెర్రిపోతుల రమణాజీ, జి.రాజకుమార్ చౌదరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం కలిసి అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. విద్యా రంగ సమస్యలపై అసోసియేషన్ తీసుకువచ్చిన సమస్యలపై విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌తో సమన్వయం చేసుకుని, ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో రాష్ట్ర అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఇనాం భూముల సమస్య పరిష్కరించరూ..



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

గొలుగొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న ఇనాం భూముల సమస్యను పరిష్కరించాలని కొత్తఎల్లవరం గ్రామ సర్పంచ్ కొల్లి రాంబాబుతో పాటు సాగు రైతులు కోరారు. ఈ మేరకు ఆర్డీవో వీవీ.రమణకు శనివారం వినతిపత్రం అందించారు. మండలంలోని కొత్తఎల్లవరం గ్రామంలో సుమారు 700 ఎకరాల ఇనాం భూములు ఉన్నాయని, వీటిని పూర్వం నుంచి తాము సాగు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కారానికి ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకు వెళ్లామని సర్పంచ్ తెలిపారు.

నేత్రపర్వంగా సత్యనారాయణస్వామి ఆలయ కలశ పునః ప్రతిష్ఠ



కలశ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య బలిఘట్టం సత్యనారాయణస్వామి ఆలయ శిఖర కలశ పునఃప్రతిష్ఠ కన్నుల పండువగా నిర్వహించారు. స్పీకర్ సిహెచ్.అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతుల చేతుల మీదుగా శనివారం ఈ కార్యక్రమం జరిగింది. కలశ స్థాపనకు ముందు యంత్ర స్థాపన, నవగ్రహాల ఆరాధన, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నవారం దేవస్థానం ఈవో సుబ్బారావు మాట్లాడుతూ గత ఏడాది డిసెంబరు 6న రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయాన్ని అన్నవరం దేవస్థానం దత్తత తీసుకున్నట్టు తెలిపారు. అప్పటి నుంచి అన్ని ధార్మిక కార్యక్రమాలు అన్నవారం దేవస్థానం ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయని చెప్పారు.వచ్చే నెల 4 తేదీన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవంలో భాగంగా స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న అయ్యన్నపాత్రుడు అన్నవరం దేవస్థానం నుంచి నిధులు మంజూరు చేయించి, ఆలయ పునర్నిర్మాణం చేయించారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ఆలయాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఇప్పుడు కల్యాణ మండపం నిర్మాణం, సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శెట్టి మోహన్, అన్నవరం దేవస్థానం పర్యవేక్షణ అధికారి ఎంవీకే సుబ్రహ్మణ్యం, వైదిక కమిటీ సభ్యులు చాపర్తి కొండబాబు, వేద పండితులు సంతోశ్‌కుమార్ పాల్గొన్నారు.

చినపాచిల పెద్దరాయికి ఘనంగా పూజలు

రావికమతం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): చినపాచిల పెద్ద రాయి (రచ్చబండ) పండుగను గ్రామస్థులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంతో మహిమ గల రాయిగా గ్రామస్థులు అనాదిగా విశ్వసిస్తున్నారు. కోర్టులు, పోలీసు స్టేషన్లలో కూడా పరిష్కారం కాని తగాదాలను సైతం ఈ పెద్ద రాయి వద్ద ఇట్టే పరిష్కారమవుతాయనేది వారి నమ్మకం. అలాగే ఈ రాయిపై ఉండి అబద్ధం చెప్పిన వారు రోజుల వ్యవధిలో ఇబ్బందులు ఎదుర్కొంటారని గ్రామస్థులు చెబుతున్నారు. అందుకే సుమారు 200 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ పెద్దరాయికి అయప్పు తగ్గకూడని ప్రతి ఏటా కోదండ సీతారాముల కల్యాణం చైత్ర ఏకాదశమి నాడు అత్యంత వైభంగా పండుగ చేస్తామని వారు తెలిపారు. గ్రామంలో ప్రతీ ఇంటి నుంచి బిందె పసుపు నీటిని తీసుకొచ్చి వేప చెట్టు చుట్టూ తిరిగి, రాయిపై వేసి పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు.



పెద్దరాయి (రచ్చబండ)కి పూజలు చేస్తున్న మహిళలు

ప్రకృతి వ్యవసాయం ఎంతో శ్రేయస్కరం

» జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లచ్చన్న



మారేపల్లిలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

దేవరాపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం రైతులకు అన్ని విధాలా శ్రేయస్కరమని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సిహెచ్.లచ్చన్న సూచించారు. మండలంలోని మారేపల్లి, కె.కోటపాడు మండలాల రైతులతో ప్రకృతి వ్యవసాయంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల మొక్కకు, మొక్కకు వేరు వ్యవస్థ ద్వారా భూమిలో పోషకాలు అభివృద్ధి చెందుతాయని, భూమి గుల్లబారి ప్రధాన పంటకు ఎటువంటి క్రిమిసంహారక ఎరువులు, పురుగుల మందులు వాడనవసరం లేదని చెప్పారు. దీనివల్ల ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నాగమణి, నాయుడుబాబు, పాత్రునాయుడు, మరిడినాయుడు, రాముడు పాల్గొన్నారు.

జూన్ నాటికి 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి

» హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు

» వచ్చే ఏడాది మార్చి నాటికి అన్నీ పూర్తిచేస్తాం

సబ్బవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా జూన్ నాటికి మూడు లక్షల ఇళ్లలో ప్రవేశాలే లక్ష్యంగా నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయని గృహ నిర్మాణ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు తెలిపారు. ఆయన శనివారం అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలోని గంగవరంలో నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ గృహాలను అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం విలేక రులతో తాతయ్యబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1.5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. రెండు నెలల్లో మరో 1.5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయను న్నామన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి రాష్ట్రంలో గృహ నిర్మాణాలన్నీ పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే వైసీపీ కుట్ర

అనకాపల్లి, ఏప్రిల్ 12 (అనకాపల్లి): తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ఠను దెబ్బతీసి మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వైసీపీ నాయకుడు భూమన కరుణాకరరెడ్డి కుట్రలు చేస్తున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు ఆరోపించారు. శనివారం ఆయన అనకాపల్లి పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ టీటీడీ చైర్మన్‌గా రెండు పర్యాయాలు పనిచేసిన కరుణాకరరెడ్డి హయాంలో అవినీతి, అక్రమాలు, అన్యమతస్థులను ప్రోత్సహించడం, సేవా టిక్కెట్ల కుంభకోణం జరిగిందన్నారు. గోశాలలో 2,668 ఆవులకు జియోట్యాగ్ చేసి పర్యవేక్షణ చేస్తున్నారని, ఏ ఆవుకైనా అనారోగ్యం పరిస్థితులు వచ్చినా, చనిపోయినా దాన్ని రికార్డుచేసి ప్రకటన చేస్తారన్నారు. అటువంటి గోశాలపై కరుణాకరరెడ్డి కావాలనే జగన్‌రెడ్డి ఆదేశాలతో తప్పుడు ప్రచారం చేస్తూ మతవిద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో జిల్లా పలువురు విద్యార్థులు సత్తా చాటారు. శనివారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు 'ఆంధ్రజ్యోతి' వద్ద తమ మనోగతాన్ని వెల్లడించారు.

ఎంబీబీఎస్ చేస్తా..



పేరు : పల్లెల జ్యోష్ణ
గ్రూపు : బైపీసీ (మొదటి సంవత్సరం)
మార్కులు : 433
ఊరు : కుంచంగి గ్రామం, అనకాపల్లి మండలం
లక్ష్యం : ఎంబీబీఎస్‌లో చేరి డాక్టర్ అవ్వడమే లక్ష్యం
కుటుంబ నేపథ్యం : తండ్రి పల్లెల పద్మారావు, తల్లి పల్లెల గౌరి. వీరిద్దరూ బ్రాండిక్స్‌లోని రోజు వారీ కూలీలు.

ఇంజనీర్‌ను అవుతా..



పేరు: ప్రధాని వసంతలక్ష్మి
గ్రూపు: ఎంపీసీ.. మార్కులు: 914/1000
ఊరు: అనంతగిరి పెదూరు
లక్ష్య: ఇంజనీర్‌ను అవుతా
కుటుంబ నేపథ్యం: తండ్రి అప్పన్న రైతు, తల్లి లక్ష్మి గృహిణి

సైంటిస్ట్‌ను అవుతా..



పేరు : మద్దు గౌతమి
గ్రూపు : ఎంపీసీ మార్కులు : 986
ఊరు : రేలుగుంట
లక్ష్యం : సైంటిస్ట్‌ను అవుతా..
కుటుంబ నేపథ్యం : తండ్రి లక్ష్మీనారాయణ వ్యవసాయం, తల్లి వెంకటలక్ష్మి కేజీబీవీలో కుక్

ఐఐటీపై దృష్టి సారిస్తా..



పేరు: కురందాసు శ్రీజ
గ్రూపు: ఎంపీసీ.. మార్కులు: 992
ఊరు: నక్కపల్లి మండలం జానకిపేట
లక్ష్యం: ఐఐటీ సాధించడం
కుటుంబ నేపథ్యం: తండ్రి మోహన్ ట్రాలీ డ్రైవర్, తల్లి గృహిణి.

డాక్టర్‌ను అవుతా..



పేరు: కె.యమున
గ్రూపు: బైపీసీ
మార్కులు: 986
ఊరు: నర్సీపట్నం
లక్ష్యం: డాక్టర్‌ను అవుతా
కుటుంబ నేపథ్యం: తండ్రి అనంత శ్రీనివాసరావు, వ్యాపారి, తల్లి కనకదుర్గ గృహిణి

ఏఐ కోర్సు చేస్తా..



పేరు: బీమవరపు రోహిత్
గ్రూపు: ఎంపీసీ
మార్కులు: 986
ఊరు: బయ్యవరెడ్డిపాలెం
లక్ష్యం: కంప్యూటర్ సైన్స్‌లో ఏ.ఐ కోర్సు చేస్తాను
కుటుంబ నేపథ్యం: తండ్రి వెంకటరమణ ప్రైవేటు కళాశాల టీచర్, తల్లి గృహిణి

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవుతా..



పేరు : అండిబోయిన సుగుణ
గ్రూపు : ఎంపీసీ (మొదటి సంవత్సరం)
మార్కులు : 460
కళాశాల : ప్రభుత్వ జూనియర్ కళాశాల, పరవాడ
ఊరు : పి.బోనంగి (పరవాడ మండలం)
కుటుంబ నేపథ్యం : తండ్రి అండిబోయిన పైడిరాజు, కూలి పని, తల్లి నీలవాణి గృహిణి
లక్ష్యం : సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావడం

గోవాడ షుగర్స్ సమస్యలను సీఎంకు నివేదిస్తా

» సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



జాతీయ సీపీఐ కార్యదర్శి నారాయణకు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

చోడవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గోవాడ షుగర్ ఫ్యాక్టరీ సమస్యలను సీఎం చంద్రబాబుకు నివేదించి ఫ్యాక్టరీ పురోభివృద్ధికి అవసరమైన సహకారం అందేలా కృషిచేస్తానని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. నర్సీపట్నంలో సదస్సుకు వచ్చిన నారాయణను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, రైతు సంఘం నాయకులు కలిసి గోవాడ షుగర్స్ సమస్యలను నారాయణ దృష్టికి తీసుకుని వచ్చారు. గోవాడ యాజమాన్యం చెరకు రైతులకు బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నదని వివరించారు. గోవాడకు ప్రభుత్వం రూ.32 కోట్లు ఆర్థిక సాయం అందించేలా చూడాలని కోరారు. దీనిపై స్పందించిన నారాయణ, చెరకు రైతుల సమస్యలకు సీఎం చంద్రబాబు నుంచి సానుకూల సాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నేతలు రాజాన దొరబాబు, సీత బెన్నంనాయుడు, కన్నయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

బల్క్‌డ్రగ్ పరిశ్రమలు వద్దంటూ ర్యాలీ



రాజయ్యపేటలో ర్యాలీ చేస్తున్న గ్రామస్థులు

నక్కపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): బల్క్‌డ్రగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దంటూ శనివారం రాజయ్యపేటలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు నేతృత్వంలో గ్రామస్థులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ కాకినాడ జిల్లా తొండంగి, యు.కొత్తపల్లి గ్రామాల్లో ప్రజలు వ్యతిరేకించిన బల్క్‌డ్రగ్ పరిశ్రమలను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడంతో పర్యావరణానికి అపారనష్టం కలుగుతుందన్నారు. ఇప్పటికే హెటిరో ఔషధ పరిశ్రమతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. రసాయన పరిశ్రమల నుంచి విడుదలవుతున్న కాలుష్యం వల్ల ఎంతో మంది వ్యాధులకు గురై మృతి చెందుతున్నారని చెప్పారు. రాజయ్యపేటలో ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేసి మత్స్యకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎం.రాజేశ్, ఎం.మహేశ్‌బాబు, కోడా కాశీరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పిక్కితాతీలు, జనసేన నాయకుడు పిక్కిస్వామి, మత్స్యకార నాయకులు సోమేశ్వరరావు, నూకరాజు, అప్పలరాజు పాల్గొన్నారు.

విశాఖకు చిత్ర పరిశ్రమ వచ్చేలా కృషి

» అల్లు అరవింద్ వంటి నిర్మాతలు స్టూడియోల ఏర్పాటుకు ఆసక్తి చూపిస్తున్నారు

» మధ్య తరగతికి సైతం వైజాగ్ ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్ అందుబాటులో ఉండేలా చూస్తాం

» భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



మాట్లాడుతున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పక్కన విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, తదితరులు

విశాఖపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఉన్న తెలుగు చిత్ర పరిశ్రమ విశాఖపట్నం తరలి వచ్చేలా ప్రయత్నిస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. భీమిలి బీచ్‌రోడ్డులోని తిమ్మాపురంలో గల వైజాగ్ ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌ను ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుతో కలిసి శనివారం ఆయన సందర్శించారు. అక్కడ విలేకరులతో మాట్లాడుతూ, విశాఖలో చిత్ర పరిశ్రమకు సంబంధించి వివిధ వర్గాలకు శిక్షణ ఇచ్చే ఉద్దేశంతో పదకొండేళ్ల క్రితం తిమ్మాపురంలో ఈ క్లబ్ (కల్చరల్ సెంటర్) ఏర్పాటు చేశామన్నారు. అయితే వైసీపీ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రంగా క్లబ్ మారిపోయిందని, కమిటీ సభ్యులు, వారి వారసులు కూడా అదే పదవుల్లో కొనసాగేలా నిబంధనలు మార్చేశారని ఆరోపించారు. వాటన్నింటినీ సవరించి మధ్య తరగతికి సైతం క్లబ్ అందుబాటులో ఉండేలా చేస్తామన్నారు. విశాఖలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి కోసం గతంలో రామానాయుడు స్టూడియో నిర్మాణానికి ప్రభుత్వం భూమి కేటాయించిందన్నారు. ఇప్పుడు అల్లు అరవింద్ వంటి నిర్మాతలు ఇక్కడ స్టూడియోల ఏర్పాటుకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ, ఈ క్లబ్‌ను ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చామన్నారు. రాజకీయాలు, గ్రూపులకు తావు లేకుండా చేస్తామని చెప్పారు.

ఇంటర్ ఫలితాల్లో వెనుకంజ

... 7వ పేజీ తరువాయి

సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లా చివరి వరుసలో ఉండడం గమనార్హం. జిల్లాలో 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా, ప్రథమ సంవత్సరంలో 43.74 శాతం, ద్వితీయ సంవత్సరంలో 60.73 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. హైస్కూల్ ప్లస్‌లో ప్రథమ సంవత్సరంలో కేవలం 36.66 శాతం మాత్రమే నమోదైంది. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో 458 మందికి 392 మంది (85.58 శాతం), ద్వితీయ సంవత్సరంలో 397కి 360 మంది (90.68 శాతం) ఉత్తీర్ణత సాధించారు. బీసీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత ప్రైవేటు కళాశాలల కంటే మెరుగ్గానే ఉంది. ప్రథమ సంవత్సరంలో 95.36 శాతం, ద్వితీయ సంవత్సరంలో 95.48 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో వృత్తివిద్యా కోర్సుల్లో ప్రథమ సంవత్సరంలో 2,174కి 1,217 మంది (55.97 శాతం), ద్వితీయ సంవత్సరంలో 2,128కి 1,429 మంది (67.15 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

ప్రభుత్వ కళాశాలల్లో అంతంత మాత్రమే..


... 7వ పేజీ తరువాయి

కళాశాల నుంచి 95 మంది పరీక్షలకు హాజరుకాగా 75, సబ్బవరం కళాశాలకు చెందిన 67కి 47, మాకవరపాలెంలో 53 మందికి 36, రోలుగుంటలో 143కి 86, కోటవురట్లలో 79కి 46, నక్కపల్లిలో 181 కి 97 మంది ఉత్తీర్ణులయ్యారు. అనకాపల్లిలో 62కి 31, పరవాడలో 192 మందికి 92, నర్సీపట్నంలో 82కి 37, మాడుగులలో 149కి 66, రాంబిల్లి మండలం లాలం కోడూరు కళాశాలలో 129 మందికి 51, ఎలమంచిలిలో 109కి 41 మంది ఉత్తీర్ణులయ్యారు. రావికమతం మండలం కొత్తకోట కళాశాలలో 22 మందికి 8, ఎలమంచిలిలో 271కి 97, బుచ్చెయ్యపేట మండలం వడ్డాదిలో 76కి 22, పాయకరావుపేట కళాశాలలో 72కి 20, వేములవాడలో 16 కి 4, దేవరాపల్లిలో 77కి 21, చోడవరంలో 87 మందికి 16 మంది ఉత్తీర్ణులయ్యారు.

ఈదురుగాలుల బీభత్సం

... 7వ పేజీ తరువాయి

నిలిచిపోయింది. దీంతో ఓ ప్రైవేటు బస్సు, ఆర్టీసీ బస్సు ఆ నీళ్లలో నిలిచిపోయాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు వర్షం కురవగా, ఆ తరువాత మళ్లీ ఎండకాసింది. అయితే మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా సాయంత్రం ఆరు గంటలు దాటినా కొన్ని ప్రాంతాల్లో ఇంకా పునరుద్ధరణ కాలేదు. దీంతో వినియోగదారులు ఇబ్బంది పడ్డారు.



పాత్రుడు కాలనీలో నేలకొరిగిన విద్యుత్ స్తంభం

క్రైం... crime news

జాతీయ రహదారిపై వ్యాన్‌ను ఢీకొన్న లారీ

» వ్యాన్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు » రేగుపాలెం జంక్షన్ వద్ద ఘటన

» రెండు కిలోమీటర్ల మేర నిలిచిపోయిన ట్రాఫిక్



ప్రమాదానికి గురై రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయిన లారీని క్రేన్ సహాయంతో తొలగిస్తున్న దృశ్యం



రేగుపాలెం జంక్షన్ వద్ద నిలిచిపోయిన వాహనాలు

ఎలమంచిలి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేగుపాలెం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై శనివారం ఉదయం ముందు వెళుతున్న వ్యాన్‌ను వెనుక నుంచి లారీ ఢీకొంది. దీంతో వ్యాన్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అయితే లారీ రోడ్డుకు అడ్డంగా నిలిచిపోవడంతో రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. తుని నుంచి అనకాపల్లి వైపు ఓ వ్యాన్ వెళుతోంది. రేగుపాలెం జంక్షన్ వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి లారీ ఢీకొంది. వ్యాన్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. లారీ రోడ్డుకు అడ్డంగా నిలిచిపోవడంతో సుమారు అర్ధగంట పాటు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆ సమయంలో తుని నుంచి విశాఖ ఆస్పత్రికి రోగిని తరలిస్తున్న అంబులెన్స్ ఆ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయింది. సకాలంలో పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించకపోవడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు క్రేన్ సహాయంతో రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయిన లారీని తొలగించడంతో వాహనాలు యథావిధిగా రాకపోకలు సాగించాయి.

చైత్రనగర్‌లో చోరీ

» 12 తులాల బంగారం అపహరణ



చోరీ జరిగిన ఇంట్లో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం సభ్యులు

చోడవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక బాలాజీనగర్‌లోని చైత్రకాలనీలో శనివారం ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి వంజరాపు లక్ష్మణరావు ఇంట్లో దొంగలు పడి 12 తులాల బంగారం అపహరించారు. శనివారం ఉదయం శంకరరావు, అతని భార్య వేరే పని నిమిత్తం బయటకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చాడు. ఇంటికి రాగానే ఇంటి తలుపులు తెరచి ఉండడం గమనించిన శంకరరావు, పోలీసులకు సమాచారం అందించారు. శంకరరావు ఇంట్లో ఉంచిన 12 తులాల బంగారం వస్తువులు అపహరించారు. ఇతర వస్తువులు అలానే ఉంచేశారు. శంకరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ అప్పలరాజు, ఎస్‌ఐలు నాగకార్తీక్, జోగారావు దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు. ఇంట్లో వేలిముద్రల ఆధారాలను క్లూస్‌టీం సభ్యులు సేకరించారు. సీఐ అప్పలరాజు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇష్టానుసారంగా గ్రావెల్ తవ్వకాలు

... 7వ పేజీ తరువాయి

గ్రావెల్ తవ్వకాల వలన కనిపించకుండా పోయాయన్నారు. కొన్నిచోట్ల రోడ్లు, విద్యుత్ హెచ్‌టీ లైన్ల కింద కూడా తవ్వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రావెల్ తవ్వకాలపై సమగ్ర వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. విశాఖ, అనకాపల్లి కలెక్టర్లతో చర్చించి ఇకపై లేఅవుట్లలో ఎటువంటి తవ్వకాలు జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట హౌసింగ్ ఈఈ ఎ.శ్రీనివాసరావు, డీఈ కేవీ సూర్యారావు, ఏఈ ఎంఎం నాయుడు, తదితరులు ఉన్నారు.

త్వరలో విద్యుత్ కష్టాలకు చెక్

... 7వ పేజీ తరువాయి

మంజూరైంది. అయితే నరసయ్యపేట వద్ద ఎంపిక చేసిన స్థలం వల్ల సబ్‌స్టేషన్ నిర్మాణం వాయిదాలు పడుతూ వచ్చింది. కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చొరవ వల్ల విద్యుత్ సబ్ స్టేషన్ స్థల సమస్య పరిష్కారమైంది. విద్యుత్ సబ్ స్టేషన్‌కు చోడవరం-లక్ష్మీపురం మార్గంలో స్థలాన్ని కేటాయించడంతో ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఏపీ ఈపీడీసీఎల్ ఏడీఈ కుమార గౌరీ వరప్రసాద్, లైన్ ఇన్‌స్పెక్టర్ రవి, తదితరులు దగ్గరుండి స్థలాన్ని చదును చేయించే పనులకు శ్రీకారం చుట్టారు. సబ్ స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టే ఇంజనీరింగ్ అధికారులు కూడా స్థలాన్ని ఇప్పటికే పరిశీలించి వెళ్లారు. వేగంగా నిర్మాణ పనులు పూర్తయి మరో మూడు నెలల్లో ఈ కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ చోడవరం వాసులకు అందుబాటులోకి రానుందని ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు తెలిపారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	110.00
లైవ్ ధర	130.00
విత్ స్కిన్	230.00
స్కిన్ లెస్	240.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419